@manamnews
www.manamnews.com

# మనం


జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | గురువారం • 16-3-2023 • సంపుటి:7 • సంచిక:71 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

ఫాల్గుణమాసం, గురువారం, తిథి: నవమి, సా.4.39 వరకు తదుపరి దశమి, నక్షత్రం: పూర్వాషాఢ, ఉ.6.24 నుంచి రేపు ఉ.4.47 వరకు, వర్జ్యం: మ.12.06-1.34 వరకు, దుర్ముహూర్తం: మ.12.01-12.48 వరకు, రాహుకాలం: మ.1.54-3.23 వరకు

## శక్తికాంత దాస్‌కు 'గవర్నర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం




న్యూఢిల్లీ, మార్చి 15: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ ఇంటర్నేషనల్ రీసెర్చ్ జర్నల్ సెంట్రల్ బ్యాంకింగ్ ఆయనకు 2023 సంవత్సరానికి గానూ 'గవర్నర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారాన్ని ప్రకటించింది. కష్టకాలంలో ఆర్బీఐ గవర్నర్‌గా ఆయన అందించిన ..మిగతా 2లో



## ఐదోరోజూ నష్టాలే..

17 వేల దిగువకు నిఫ్టీ 2




## హెచ్3ఎన్2 వైరస్ వ్యాప్తి..

పుదుచ్చేరిలో స్కూళ్ల మూసివేత

పుదుచ్చేరి, మార్చి 15: ఇన్‌ఫ్లుయెంజా కేసులు ప్రజలను భయపెడుతున్నాయి. కరోనా లక్షణాలు కలిగి ఉన్న ఈ వ్యాధి వల్ల ప్రజలు తీవ్ర అస్వస్థతలకు గురవుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక రోగాలు ఉన్న వారిపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ కేసుల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో పలు రాష్ట్రాలు హెచ్3ఎన్2 వైరస్‌కు సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేస్తున్నాయి. ఇదిలా ఉంటే పెరుగుతున్న కేసుల నేపథ్యంలో పుదుచ్చేరి ప్రభుత్వం కీలక ..మిగతా 2లో



# నేడే బడ్జెట్..

సభలో ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి

ఉదయం కేబినెట్ భేటీ.. బడ్జెట్‌కు ఆమోదం

వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టనున్న మంత్రి కాకాణి

ఉదయం 7.30కు బడ్జెట్ ప్రతులకు పూజా కార్యక్రమం

వివిధ శాఖలకు కేటాయింపులపై ఆసక్తి

సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ఉండేలా జాగ్రత్తలు

అమరావతి, మార్చి 15 (మనం న్యూస్): ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బడ్జెట్ సమయం వచ్చేసింది. ఆర్థికమంంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తన లెక్కల చిట్టా నేడు అసెంబ్లీలో విప్పనున్నారు. అసెంబ్లీలో 2023-24 బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నారు వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. ఇటు శాసనమండలిలో ఆర్థిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నారు ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష. మండలిలో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నారు మంత్రి సీదిరి అప్పలరాజు. నేడు ఏపీ క్యాబినెట్ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన ఉదయం 8 గంటలకు మొదటి బ్లాక్‌లో జరుగనున్న సమావేశంలో బడ్జెట్‌కు ఆమోదం తెలపనున్నారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్‌ను ఆమోదించనుంది మంత్రి మండలి. ఇదిలా ఉంటే ఉదయం 7:30 గంటలకు బడ్జెట్ ప్రతులకు పూజ కార్యక్రమం నిర్వహిస్తారు. సచివాలయంలోని సెకండ్ బ్లాక్ తన ఛాంబర్‌లో పూజ కార్యక్రమంలో పాల్గొననున్నారు ఆర్థిక మంత్రి బుగ్గన. ఆర్థికపరమైన విమర్శలు పెద్ద ఎత్తున ఎదుర్కొంటున్న ఈ సందర్భంలో ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌కుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది. ఈ క్రమంలో సంక్షేం.. అభివృద్ధి సమపాళ్లల్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటోంది ఏపీ సర్కార్. ఉభయ సభల్లో ఒకే సమయానికి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు మంత్రులు. ఎన్నికల ఏడాది కావడంతో ఈ బడ్జెట్టులో వివిధ శాఖలకు కేటాయింపులు ఏ విధంగా ఉంటాయోననే అంశంపై ఆసక్తి నెలకొంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్టును గురువారం సభలో ప్రవేశపెట్టనుంది ప్రభుత్వం. ఉదయం 11 గంటలకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశ ..మిగతా 2లో

## విశాఖ నుంచే పాలన..



### అసెంబ్లీ వేదికగా క్లారిటీ ఇవ్వనున్న సీఎం..!

అమరావతి, మార్చి 15 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే.. జులై నుంచి విశాఖకు వెళ్తున్నామని మంత్రులకు చెప్పారు సీఎం జగన్.. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా ఆమోదించాల్సిన బిల్లుల కోసం కేబినెట్ భేటీ ఏర్పాటు చేశారు. అధికారికంగా కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మంత్రులతో మాట్లాడిన సీఎం.. విశాఖ నుంచి పరిపాలన గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారట.. ఉగాది నుంచి సీఎం జగన్.. విశాఖకు వెళ్తారని అక్కడి నుంచే పరిపాలన చేస్తారని కొంత కాలంగా ప్రచారం సాగుతూ వచ్చింది.. అయితే దీనిపై సీఎం జగన్ స్పందిస్తూ.. ఇప్పుడే కాదని స్పష్టంచేశారట.. జులైలో విశాఖ వెళ్తామని పేర్కొన్నట్టుగా తెలుస్తోంది. మొత్తంగా విశాఖ నుంచి పాలనపై ఫోకస్ పెట్టారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. వచ్చే విద్యాసంవత్సరం విశాఖ నుంచి పాలన ప్రారంభించాలన ప్లాన్‌లో ఉన్నారు.. జులై నుంచి విశాఖ నుంచి పాలన చేయనున్నట్లు నిన్న మంత్రులతో స్పష్టం చేసిన సీఎం జగన్.. ఇవాళ అసెంబ్లీ వేదికగా స్పష్టత ఇచ్చే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది.. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం ఇవ్వనున్నారు ముఖ్యమంత్రి జగన్.. తన సమాధానంలో భాగంగా విశాఖ నుంచి పాలన అంశాన్ని ప్రస్తావించే అవకాశం ..మిగతా 2లో



## రైతులకు నెల నెలా రూ.3వేల పింఛన్..

కేంద్ర పథకం

అర్హత, వివరాలు ఇవే

న్యూఢిల్లీ: రైతుకు ఆసరా కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక పథకాలు ప్రవేశపెట్టింది. రైతుల రుణాల కోసం కిసాన్ క్రెడిట్ కార్డులను ఇస్తోంది. పెట్టుబడి సాయం కోసం పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని అమలు చేస్తోంది. అలాగే, వయసు పైబడిన రైతులకు ఆర్థికంగా తోడుగా నిలవాలనే ఉద్దేశంతోనే అమలు చేస్తున్న మరో పథకమే ప్రధాన మంత్రి కిసాన్ ..మిగతా 2లో

## అసెంబ్లీ నుంచి 13 మంది శాసనసభ్యుల సస్పెన్షన్

స్పీకర్ పోడియం వద్ద కోటంరెడ్డి నిరసన 2



## ప్రగతిలో ఏపీ నెంబర్ 1



విద్య, ఆరోగ్య రంగాల్లో అనూహ్య అభివృద్ధి

ఆలిండియా యావరేజ్ కన్నా ఏపీ తలసరి ఆదాయం ఎక్కువ

ప్రణాళికా శాఖ కార్యదర్శి విజయ్ కుమార్

రాష్ట్ర సోషియో ఎకనామిక్ సర్వే విడుదల

అమరావతి, మార్చి 15 (మనం న్యూస్): అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నేడు సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో శాసనసభలోని సీఎం చాంబర్‌లో 2022-23 సామాజిక ఆర్థిక సర్వేను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విడుదల చేశారు. ప్రగతిలో ఏపీ నంబర్ వన్ అని ప్రణాళికశాఖ కార్యదర్శి విజయ్ కుమార్ అన్నారు. అన్ని రంగాల్లోనూ అభివృద్ధి కనిపిస్తోందన్నారు. ఆలిండియా యావరేజ్ కన్నా ఏపీ ..మిగతా 2లో



## నన్ను అపహరించి, హత్య చేయడమే వారి లక్ష్యం..!

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్

ఇస్లామాబాద్, మార్చి 15: ఆర్థిక ఇక్కట్లు అనుభవిస్తోన్న పాకిస్థాన్‌లో రాజకీయ ఘర్షణ వాతావరణం నెలకొంది. విదేశీ కానుకల దుర్వినియోగం కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. పోలీసులు ఆయన అరెస్టుకు యత్నించడంతో లాహోర్‌లో తీవ్ర ఘర్షణ తలెత్తింది. పోలీసులు, పాకిస్థాన్ తెహ్రీక్ ..మిగతా 2లో

## జెండా పవన్‌ది.. అజెండా టీడీపీది



రాజకీయ సిద్ధాంతం లేని పార్టీ జనసేన

కాపులను మూటగట్టి అమ్మేయాలన్నదే ఆయన లక్ష్యం

175 స్థానాల్లో పోటీచేసే ధైర్యం లేదు

అది కాపు జనసేన కాదు.. కమ్మ జనసేన

మంత్రి గుడివాడ అమర్నాథ్ 2

## సభ నుంచి సరే.. ప్రశ్నించే గొంతుల్ని సస్పెండ్ చేయగలరా?

పీఏసీ చైర్మన్, టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ 2



అమరావతి, మార్చి 15 (మనం న్యూస్): ప్రభుత్వంపై మండిపడ్డారు పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్. పొరుగు రాష్ట్రాలు కడుతున్న అక్రమ ప్రాజెక్టుల వల్ల రాయలసీమకు జరుగుతున్న అన్యాయం వివరిస్తే మమ్మల్ని సభ నుంచి సస్పెండ్ చేశారు. అసలు ఎందుకు సస్పెండ్ చేశారో కూడా ప్రభుత్వం సమాధానం చెప్పుకోలేకపోతోంది. సభ నుంచి సస్పెండ్ చేయగలరేమో కానీ ప్రశ్నించే గొంతును సస్పెండ్ చేయలేరు. కర్ణాటక నిర్మించే అప్పర్ భద్ర ప్రాజెక్ట్ వల్ల రాయలసీమకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నా ప్రభుత్వం ప్రశ్నించలేకపోతోంది. తెలంగాణ రాష్ట్రం ఎగువన నిర్మించే అక్రమ ప్రాజెక్టులు వల్ల ఎంత నష్టమో వివరించాన్నారు. తెలంగాణ, కర్ణాటకల్లో ఉన్న తమ ఆస్తులు కాపాడుకునేందుకే, ప్రభుత్వ పెద్దలు రాయలసీమను నాశనం చేసే ..మిగతా 2లో




## వారు కూడా రావాలి

ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని కూడా సమావేశాలకు ఆహ్వానించండి

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం 2

## నిజాలు కచ్చితంగా బయటకు రావాలి



నాన్న హత్యలో వారి ప్రమేయం ఉందని నమ్ముతున్నా

నాకు తెలిసిన విషయాలన్నీ సీబీఐకి డాక్యుమెంట్లలో రూపంలో సమర్పించా

వివేకా కుమార్తె సునీతారెడ్డి 2


### మంచిమాట

మనిషి తన చేతలతో గొప్పవాడు అవుతాడు కానీ జన్మతః కాదు.

శుభోదయం

## వైద్య నియామకాలకు స్పెషల్ మెడికల్ బోర్డు ఏర్పాటు

విజయవాడ, మార్చి 15 (మనం న్యూస్): వైద్య ఆరోగ్య శాఖలో ఇప్పటికే పలు విప్లవాత్మక చర్యలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వైద్య, ఆరోగ్య శాఖలో నియామకాల కోసం ప్రత్యేకంగా ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఏపీ ఎంఎస్ఆర్‌బీ) ఏర్పాటు చేసింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం రాష్ట్ర, జోనల్, జిల్లా స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖలో పోస్టుల భర్తీకి కొత్తగా మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డును ఏర్పాటు చేస్తూ ఏపీ ప్రభుత్వం ..మిగతా 2లో



## సినీ, రాజకీయరంగాల్లో ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర

ఎన్టీఆర్ శత జయంత్యుత్సవాలకు హాజరుకావడం సంతోషంగా ఉంది

ఎవరి రుణం ఉంచుకోలేదు

ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ 2



# ఐదోరోజూ నష్టాలే..

ముంబయి, మార్చి 15: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలను నష్టాలు వెంటాడుతున్నాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన మన మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకుల అనంతరం నష్టాల్లో ముగిశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్, టెలికాం స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీలు నష్టాలు చవిచూశాయి. దీంతో ఆరంభ లాభాలు ఆవిరయ్యాయి. ఫలితంగా వరుసగా ఐదోరోజూ మన మార్కెట్లకు నష్టాలు తప్పలేదు. సెన్సెక్స్ 344 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 17వేల దిగువన ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.59గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో ఈ ఉదయం మన మార్కెట్లు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 58,268 పాయింట్ల వద్ద 300కు పైగా లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్.. ఓ దశలో 58,473 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. అమ్మకాల ఒత్తిడితో మధ్యాహ్నం తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. చివరికి 344.29 పాయింట్లు కోల్పోయి 57,555.90 వద్ద సెన్సెక్స్ ముగిసింది. నిఫ్టీ 71.10 పాయింట్ల నష్టంతో 16,972 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్లో ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, టైటాన్, ఎల్అండ్‌టీ, పవర్ గ్రిడ్, కోటక్ బ్యాంక్, అల్ట్రాటెక్, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్సర్వ్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్, రిలయన్స్, హెచ్‌యూఎల్, నెస్లే నష్టాలు మూటగట్టుకున్నాయి. మెటల్, ఫార్మా, క్యాపిటల్ గూడ్స్ మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు నష్టాల్లో ముగిశాయి. మరోవైపు ఆసియా మార్కెట్లయిన షాంఘై, టోక్యో, హాంకాంగ్, సియోల్ మాత్రం లాభాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

## శక్తికాంత దాస్‌కు 'గవర్నర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం

(మొదటిపేజీ తరువాయి)

సేవలకు గానూ ఈ పురస్కారం ప్రకటించినట్లు సెంట్రల్ బ్యాంకింగ్ తెలిపింది. నాన్ బ్యాంకింగ్ సంస్థ కుప్పకూలినప్పుడు, కొవిడ్-19 ఒకటి, రెండు వేవ్‌లు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా నెలకొన్న ద్రవ్యోల్బణం ఒత్తిళ్లను అధిగమించే విషయంలో ఆర్బీఐ గవర్నర్‌గా సమర్థంగా నిర్వహించారని సెంట్రల్ బ్యాంకింగ్ కొనియాడింది. ఆయన నాయకత్వంలోనే కఠిన సంస్కరణలు తీసుకురావడంతో పాటు, వినూత్న పేమెంట్ వ్యవస్థలు భారత్‌లో పరిచయం అయ్యాయని పేర్కొంది. కరోనా సమయంలో వృద్ధి కోసం ఆయన చేపట్టిన చర్యలను కొనియాడింది. ఈ పురస్కారం అందుకున్న రెండో ఆర్బీఐ గవర్నర్‌గా శక్తికాంత దాస్ నిలిచారు. ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్‌కు 2015లో ఈ పురస్కారం లభించింది.

## హెచ్3ఎన్2 వైరస్ వ్యాప్తి..

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుంది. 1 నుంచి 8వ తరగతి వరకు పాఠశాలలను 10 రోజుల పాటు మూసేస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు పుదుచ్చేరి విద్యాశాఖ మంత్రి నమశ్శివాయం ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. హెచ్3ఎన్2 వైరస్ ఇన్ఫెక్షన్లు పెరగడంతో పుదుచ్చేరి మార్చి 16 నుండి 10 రోజుల పాటు 1 నుండి 8 తరగతులకు పాఠశాలలను మూసివేయనుంది. ఇన్ఫ్లుయెంజా ఏ వైరస్ సబ్ వేరియంట్ హెచ్3ఎన్2 తీవ్ర శ్వాసకోశ సమస్యలకు దారి తీస్తోంది. దేశవ్యాప్తంగా ఫ్లూ కారణంగా ఇప్పటి వరకు ఏడుగురు మరణించారు. నిన్న గుజరాత్ రాష్ట్రంలో ఓ మహిళ హెచ్3ఎన్2 వైరస్ వల్ల మరణించింది. ఈ వైరస్ వల్ల దేశంతో తొలి మరణం కర్ణాటక హసన్‌లో నమోదు అయింది. హర్యానాలో కూడా హెచ్3ఎన్2 వల్ల మరణించారు. శుక్రవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, జనవరి 2 మరియు మార్చి 5 మధ్య భారతదేశంలో 451 హెచ్3ఎన్2 వైరస్ కేసులు నమోదయ్యాయి. ఈ కొత్త వేరియంట్ వల్ల శరీర నొప్పులు, జ్వరం, చలి, అలసట, డయేరియా, వాంతులు, దగ్గు , గొంతు నొప్పి, ముక్కు కారడం, తలనొప్పి వంటి లక్షణాలు ఉంటున్నాయి. ఇదిలా ఉంటే మార్చి చివరి నాటికి ఫ్లూ వ్యాధి తగ్గుతుందని కేంద్రం ప్రకటించింది. డాక్టర్ల సూచన లేకుండా సొంత మెడిసిన్స్ వాడొద్దని, యాంటీ బయాటిక్ మాత్రలు వాడొద్దని సూచించింది.

## రైతులకు నెల నెలా రూ.3వేల పింఛన్..

(మొదటిపేజీ తరువాయి)

మాన్‌ధన్ యోజన. ఈ పథకం కింద 60 ఏళ్లు నిండిన రైతులు నెలకు కనీసం రూ.3 వేల చొప్పున పెన్షన్ పొందచ్చు. ఈ పథకం అర్హత, నమోదు వివరాలు ఇవీ..

**అర్హత..**

దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సంబంధిత భూ రికార్డుల్లో పేర్లు ఉండాలి. అందులో 2 హెక్టార్ల వరకు సాగు చేయదగిన భూమి కలిగి ఉండాలి. 18-40 మధ్య వయసున్నవారై ఉండాలి. వయసు 60 దాటాక ఈ పథకం కింద నెలకు కనీస పింఛను రూ.3 వేలు అందుతుంది. ఒక వేల అర్హుడైన వ్యక్తి మరణిస్తే అతడి జీవిత భాగస్వామికి 50 శాతం పెన్షన్ వస్తుంది. కేవలం భాగస్వామికి మాత్రమే ఇలా పెన్షన్ లభించే వెసులు బాటు ఉంటుంది. అతడి పిల్లలకు వర్తించదు.

**ఎంత కట్టాలంటే?**

అర్హుడైన రైతు తనకు 60 ఏళ్లు వచ్చేంత వరకు నెలకు రూ.55 నుంచి రూ.220 వరకు చెల్లించాలి. రైతుకు 60 ఏళ్లు నిండగానే పెన్షన్ కోసం క్లెయిమ్ చేసుకోవాలి. అనంతరం ప్రతి నెలా రైతు బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం ఆ పెన్షన్ను అందిస్తుంది.

**వీరు అనర్హులు..**

నేషనల్ పెన్షన్ స్కీం, ఈఎస్ఐ, ఈపీఎఫ్‌వో పథకం తో పాటు ఏ ఇతర చట్టబద్ధమైన సామాజిక భద్రతా పథకాల నుంచి లబ్ధి పొందుతున్న వారు.. జాతీయ పెన్షన్ పథకాన్ని ఎంచుకున్న రైతులు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ పథకానికి అనర్హులు.

**ఇవీ కావాల్సినవి..**

ఈ పథకంలో చేరాలంటే దరఖాస్తుదారుడు ఆధార్కార్డు, బ్యాంకు పాస్బుక్, పేరు, పుట్టిన తేదీ, బ్యాంకు ఖాతా వివరాలు, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ, జీవిత భాగస్వామి వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. అర్హత గల రైతులు తమ ప్రాంతంలో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్/ మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్న రైతులు 60 ఏళ్లు వచ్చే వరకు నెలవారీ చందాగా రూ.55 నుంచి రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. 60 ఏళ్లు నిండాక పింఛన్ అందుతుంది.



# నేడే బడ్జెట్..

(మొదటిపేజీ తరువాయి)

పెట్టనున్నారు. ఈసారి కూడా ఎప్పటిలాగే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. సాధారణ బడ్జెట్టును మంత్రి బుగ్గన ప్రవేశపెట్టాక.. ఆ తర్వాత వ్యవసాయ బడ్జెట్టును మంత్రి కాకాని ప్రజెంట్ చేయనున్నారు. ఈసారి మాత్రం సుమారు రెండు లక్షల 65 వేల నుంచి 70 వేల కోట్ల మధ్య బడ్జెట్ అంచనాలు రూపొందించినట్లు తెలిసింది. వచ్చే ఏడాది ఎన్నికలుండటంతో ఇదే చివరి పూర్తి స్థాయి బడ్జెట్ అవుతుంది. అంతేకాదు ఎన్నికల బడ్జెట్ కావడంతో గతం కంటే ఎక్కువ కేటాయింపులతో బడ్జెట్ రూపకల్పన చేసినట్లు తెలుస్తోంది. గతేడాది గ్రామీణాభివృద్ధితో పాటు విద్య, వైద్యం, సంక్షేమం, సాగునీటి రంగాలకు అధిక కేటాయింపులు చేసింది ప్రభుత్వం. వ్యవసాయ బడ్జెట్టును 13వేల 630 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టింది. ఈసారి కూడా నవరత్నాలు, సంక్షేమ పథకాలకు కేటాయింపులు ఎక్కువగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఈసారి బడ్జెట్ ప్రతిపాదనలు అందించే సమయంలోనే ఆర్థిక శాఖ అధికారులు పలు శాఖలకు కీలక సూచనలు చేశారు. కేటాయింపులు ఎక్కువగా చేసినా కొన్ని శాఖల్లో ఆమేర పూర్తిస్థాయిలో ఖర్చు పెట్టడం లేదు. దీంతో ప్రతిపక్షాల విమర్శలకు అవకాశం ఇచ్చినట్లవుతుంది. దీంతో ఈసారి ఖచ్చితమైన లెక్కలతో అంచనాలు తయారు చేయాలన్న సూచనలతో శాఖలు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నాయి. గతేడాది సంక్షేమ పథకాల అమల్లో భాగంగా డీబీటీల కోసం 48 వేల కోట్ల రూపాయల మేర కేటాయించింది ప్రభుత్వం. ఈసారి ఆ మొత్తాలను 50 వేల కోట్ల రూపాయల మేర కేటాయింపులు చేస్తున్నట్లు తెలిసింది. మొత్తం 21 పథకాలకు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయనుంది ప్రభుత్వం. ఇక నవరత్నాలతో పాటు విద్య, వైద్య రంగాలకు మొదటి నుంచి అధిక ప్రాధాన్యత ఇస్తుంది ప్రభుత్వం. విద్య, వైద్య రంగాల్లో నాడు-నేడు కోసం భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. మహిళాభివృద్ధి కోసం ప్రత్యేకంగా కేటాయింపులు చేయనుంది. గతేడాది తక్కువ కేటాయింపులు చేసిన వివిధ శాఖలకు ఈసారి కాస్త ఎక్కువగా కేటాయింపులు చేసినట్లు సమాచారం. మొత్తంగా ఎన్నికల బడ్జెట్ కావడం, 98 శాతం హామీలు నెరవేర్చామని చెబుతున్న ప్రభుత్వం.. ఈసారి ప్రజలను ఆకట్టుకునేలా ఎలా ముందుకెళ్తుందనేది ఉత్కంఠగా మారింది. ఇక ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, హౌసింగ్ వంటి శాఖలకు కేటాయింపులు ఏ విధంగా ఉంటాయనేది చూడాల్సి ఉంటుంది.

# జెండా పవన్‌ది.. అజెండా టీడీపీది

అమరావతి, మార్చి 15 (మనం న్యూస్): రాజకీయ సిద్ధాంతం లేని పార్టీ జనసేన అని ఏపీ పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. ఏపీ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ, ''ఏ ఉద్దేశంతో నిన్న సభ పెట్టారో పవన్‌కే తెలీదు.. జెండా పవన్‌ది.. అజెండా టీడీపీది అంటూ మంత్రి అమర్నాథ్ ఎద్దేవా చేశారు. తమ పార్టీ ఏం చేస్తుందో చెప్పకుండా గంటన్నర పవన్ మాట్లాడారు. పవన్ సభకు వచ్చిన కార్యకర్తలు చాలా అమయాకులు. పవన్ కళ్యాణ్ బంకర్ టు బందర్.. నెలన్నర రోజుల పాటు బంకర్‌లో దాక్కున్నాడు. కాపు కులాన్ని మూటగట్టి బాబుకు అమ్మేయాలన్నదే లక్ష్యం. 175కు 175 స్థానాల్లో పోటీ చేసే ధైర్యం లేదు. నీది కాపు జనసేన కాదు.. కమ్మ జనసేన'' అంటూ మంత్రి నిప్పులు చెరిగారు.

**ముమ్మాటికీ దత్తపుత్రుడే..**

మేం ఇప్పటికే అనేక సందర్భాల్లో వపన్ కళ్యాణ్ అనే వ్యక్తి చంద్రబాబుకు దత్తపుత్రుడని చెప్పుకుంటూ వచ్చాం. దానికి నిన్నటి సభతో మరోసారి అందరికీ తెలిసిపోయింది. పవన్ కళ్యాణ్ ప్రసంగం ద్వారానే తనకు తానుగానే చంద్రబాబు మనిషినని చెప్పుకున్నట్లైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిని ఓడించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలనే తాపత్రయంతోనే పవన్‌కళ్యాణ్ ఊగిపోయే ప్రసంగాలు చేస్తున్నాడని అందరికీ నిన్నటితో అర్ధమైంది. చంద్రబాబును, టీడీపీని పవన్ కల్యాణ్ పల్లెత్తు మాట ఎందుకు అనలేకపోతున్నాడనేది ఈరోజు ప్రజలంతా చర్చించుకుంటున్నారు.

**అసెంబ్లీకి రావాలనుకుంటే పాసులిస్తాం..**

ఏదో రకంగా పవన్ కళ్యాణ్ అసెంబ్లీకి వస్తానని చెబుతున్నాడు. అసెంబ్లీకి రావాలంటే ఎన్నికల వరకు ఆగాల్సిన పనేముంది..? కావాలంటే, అసెంబ్లీ విజిటింగ్ పాసులు మేం ఏర్పాటుచేస్తాము కదా..? మా స్పీకర్ని అడిగితే, రెండు పాసులు ఇస్తారు. వాటిని పట్టుకుని అసెంబ్లీ ఎలా ఉంటుందో.. అనేది చూసి పవన్కళ్యాణ్ వెళ్లిపోవచ్చు.

**175 చోట్ల పోటీచేసే దమ్ములేని నేత..**

ఎన్నికల్లో 175 స్థానాలకు 175చోట్ల పోటీచేస్తానని చెప్పుకునే ధైర్యం జనసేన అధినేతగా పవన్కళ్యాణ్కు ఉందా..? అంటే, అంతటి సాహసం కూడా ఆయనకు లేదు. కనీసం, ఇంకో రాజకీయ పార్టీతో కలిసి ఎన్నికలకు వస్తామని చెప్పడానికీ అతని దగ్గర క్లారిటీ లేదు. చివరికి పవన్ ఏ నిర్ణయం తీసుకున్నా.. ఎవరికి అమ్ముడుపోయినా.. దాంట్లో తన కేడర్, తనను నమ్ముకున్నవారంతా భాగస్వామ్యులు అవ్వాలని కోరుతున్నాడు.

**పొంతనలేని మాటలతో ఊకదంపుడు ప్రసంగం..**

ఈ రాష్ట్రంలో ఇక్కడెవరికీ దమ్మూ, ధైర్యం లేదంటున్నాడు పవన్ కళ్యాణ్. తెలంగాణలో ఉన్న పోరాటస్ఫూర్తి ఇక్కడ లేదంటున్నాడు. పోనీ, తెలంగాణలోనైనా ఎన్నికల్లో పవన్ పోటీకి వెళ్లవచ్చు కదా..? అదీ చేయడు. ఆంధ్రా, తెలంగాణలో ఆయన ఎక్కడ తిరగాలన్నా ఏదొక పార్టీతో అంటకాగడం అలవాటైంది. సందర్భాన్ని బట్టి సామాజిక వర్గాలను రెచ్చగొట్టడం అనేది ఈమధ్య పవన్కు బాగా పరిపాటిగా మారింది. వంగవీటి మోహనరంగా గురించి మాట్లాడతాడు. రంగా కాపు, ఆయన సతీమణి కమ్మ కులం అంటాడు. వారిద్దరికీ పుట్టిన రాధాకు రెండు కులాలంటాడు. ఒంగోలులో తనకు ముగ్గురు రెడ్లు స్నేహితులున్నారంటాడు. వాళ్ల పేర్లు కూడా చెబుతాడు. ఆయనవన్నీ పొంతనలేని మాటలే.. అసలు, పవన్కకు ఈ కులాల గోల ఎందుకు..?

**పవన్ నాయకత్వాన్ని నమ్మితే మునిగినట్టే..**

జనసేన పార్టీకి ఒక అజెండా ఉందా..? ఒక సిద్ధాంతం లేదా..? ఆయన పార్టీ స్టాండ్ ఏంటో పవన్ చెప్పాలి కదా..?. చివరికి, పవన్.. జనసేన పార్టీని ఎందుకు పెట్టారయ్యా అంటే, జగన్మోహన్రెడ్డిని ఓడించడానికే తప్ప వాళ్లు అధికారంలోకి రావడానికో.. వాళ్ల పార్టీ నాయకులు రాజకీయంగా ఎదగడానికో పెట్టలేదు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికే పోరాడతానని ఆయన మాటల్లో నిన్న స్పష్టమైంది. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాల్సింది జనసేన పార్టీ కార్యకర్తలు, పవన్ వెంట తిరిగే నాయకులనే చెప్పాలి. వవన్ కళ్యాణ్ అనే వ్యక్తి ఆయన్ను నమ్ముకున్న పాపానికి తమను మూటగట్టి తెలుగుదేశం పార్టీకి అమ్మాలని చూస్తున్నాడని జనసేన కేడర్ అర్థం చేసుకోవాలి.

**పవన్ పవర్ స్టారా..? ఫ్లవర్ స్టారా?: కరణం ధర్మశ్రీ**

పవన్ పవర్ స్టారా..? ఫ్లవర్ స్టారా అంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఎద్దేవా చేశారు. నీ మాటలు అన్నీ విడ్డూరంగా ఉన్నాయి. ''కాపు కులం అంతా సీఎం జగన్ వైపే ఉంది. రాజకీయంలో ఓ అజెండా ఉండాలి. జనసేన తొత్తుల పార్టీ'' అంటూ కరణం ధర్మశ్రీ దుయ్యబట్టారు.

# సినీ, రాజకీయరంగాల్లో ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర

తెనాలి, మార్చి 15 (మనం న్యూస్): జన్మనిచ్చి అభిమానుల గుండెల్లో స్థానం కల్పించిన తన తండ్రి ఎన్టీఆర్ శత జయంత్యుత్సవాలకు హాజరుకావడం సంతోషంగా ఉందని ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ శత జయంత్యుత్సవాలను పురస్కరించుకుని గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అలనాటి నటి సావిత్రి కుమార్తె విజయ చాముండేశ్వరి, నాగిరెడ్డి కుమారుడు విశ్వనాథరెడ్డికి 'ఎన్టీఆర్' పేరిట అవార్డులను బాలకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ''సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేశారు. ఆయన ఎవరి రుణం ఉంచుకోలేదు. చెన్నైకి తెలుగు గంగ ద్వారా నీరు అందించారు. కష్టపడి పనిచేశారు కాబట్టే బి.నాగిరెడ్డి, సావిత్రి గార్లను ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు. వాళ్లు చేసిన సినిమాలు ఇప్పటికీ సజీవంగా ఉన్నాయి. నటన అంటే సావిత్రిలా ఉండాలి.. ఆమె నటన అజరామరం. అందుకే ఆమె మహానటిగా అందరి గుండెల్లో నిలిచిపోయారు. ఎన్టీఆర్ అవార్డు అందుకునేందుకు సావిత్రి కుమార్తె చాముండేశ్వరి రావడం ఆనందంగా ఉంది. తెనాలి ప్రాంతం ఎందరో ప్రముఖులు, కవులు, కళాకారులకు జన్మనిచ్చిన ప్రాంతం. వారంతా సినిమా రంగంపై చెరగని ముద్ర వేశారు. ఎన్టీఆర్తో నటించిన వారంతా చిరస్మరణీయులే. ఇవాళ పాతాళ భైరవి సినిమా విడుదలైన రోజు కావటం మరో విశేషం. కమర్షియల్ సినిమాలకు ఎన్టీఆర్ ఆద్యులు. ఆయన నటించిన భక్తిరస సినిమాలు ఎంతో పేరు తెచ్చి పెట్టాయి.. ప్రజల్లో భక్తిభావం పెంపొందించాయి. నాన్న గారిలా నేను కూడా కులమతాలకు అతీతం. నా అభిమానులు నా కుటుంబంలో భాగమే'' అని బాలకృష్ణ అన్నారు.

# పొత్తులపై క్లారిటీ వచ్చాకే భవిష్యత్ కార్యాచరణ

### పవన్ కామెంట్లపై స్పందించిన సోమువీర్రాజు



అమరావతి, మార్చి 15 (మనం న్యూస్): జనసేన 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మచిలీపట్నం వేదికగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో పొత్తులపై ఆసక్తికర కామెంట్లు చేశారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ఇక, పవన్ కల్యాణ్ కామెంట్లపై స్పందించిన బీజేపీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు.. కీలక వ్యాఖ్యలు చేశారు. కృష్ణా జిల్లా గుడివాడలో జిల్లా స్థాయి భారతీయ జనతా పార్టీ బూత్ స్వశక్తి కిరణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న సోము వీర్రాజు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనసేన, తెలుగుదేశం పొత్తుపై పవన్ కళ్యాణ్ ఎక్కడ మాట్లాడలేదని గుర్తుచేశారు.. పవన్ బీజేపీతో పొత్తుపైనే మాట్లాడడం జరిగిందన్న ఆయన.. టీడీపీతో పొత్తుపై జనసేన పార్టీ క్లారిటీ ఇచ్చిన తర్వాత.. తమ భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తాం అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.. ఇక, రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ నెలలో శక్తి కేంద్ర ఆధారిత పాదయాత్రను నిర్వహిస్తాం అన్నారు సోము వీర్రాజు.. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్ర రాష్ట్రంలో ఈ మాత్రం అభివృద్ధి అయినా జరుగుతుంది.. 8,16, 503 కోట్ల రూపాయలతో 503 మౌలిక వసతుల ప్రాజెక్టుల కోసం 2020వ సంవత్సరంలోనే కేంద్రం ఆమోదముద్ర వేసిందని తెలిపారు.. కేంద్ర ప్రభుత్వం అమరావతి రాజధానిగా గుర్తించి ఈ ప్రాంత అభివృద్ధి, పరిశ్రమల నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో ఉత్తరాంధ్రకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేసిన ఆయన.. ఈ రోజు విశాఖ క్యాపిటల్ అంటూ ప్రజలను మభ్య పెట్టేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు.. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చిత్తశుద్ధితో కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులతో ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిందన్నారు సోము వీర్రాజు.

# నన్ను అపహరించి, హత్య చేయడమే వారి లక్ష్యం..!

(మొదటిపేజీ తరువాయి)

ఏ ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ కార్యకర్తలు పరస్పర దాడులకు దిగారు. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ ఖాన్ ట్విటర్ వేదికగా వరుస పోస్టులు పెడుతున్నారు. 'నన్ను అపహరించి, హత్య చేయడమే వారి అసలు ఉద్దేశం. అరెస్టు ప్లాన్ అనేది ఒక డ్రామా మాత్రమే. వారు బాష్పవాయువు, జలఫిరంగులు వాడారు. చివరకు లైవ్ ఫైరింగ్‌కు పాల్పడ్డారు. నేను నిన్న సాయంత్రం ష్యూరిటీ బాండ్‌పై సంతకం చేసినా.. డీఐజీ దానిని అంగీకరించలేదు. వారి అరెస్టు ప్లాన్‌లో నిస్సందేహంగా ఏదో దురుద్దేశం ఉంది' అని బుల్లెట్ల షెల్స్‌తో ఉన్న వీడియోను ఇమ్రాన్ పోస్టు చేశారు.

**ఇదంతా లండన్ ప్లాన్‌లో భాగమే..!**

తన అరెస్టు కుట్ర అంతా లండన్ ప్లాన్‌లో భాగమని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. ఈ మేరకు వీడియో విడుదల చేశారు. 'ఇదంతా లండన్ ప్రణాళికలో భాగం. ఇమ్రాన్‌ను జైల్లో పెట్టడానికి, పీటీఐని లేకుండా చేయడానికి, నవాజ్ షరీఫ్ మీద కేసులన్నీ కొట్టివేయించడానికి అక్కడ ఒక ఒప్పందం మీద సంతకాలు జరిగాయి' అని వ్యాఖ్యలు చేశారు. తాను మార్చి 18న కోర్టుకు వస్తానని హామీ ఇచ్చినప్పటికీ.. తన ప్రజలపై ఎందుకు దాడి చేయాల్సి వచ్చిందో అర్థం కావడం లేదన్నారు. మంగళవారం ఇమ్రాన్‌ను అరెస్టు చేసేందుకు పోలీసులు భారీ సంఖ్యలో లాహోర్‌లోని జమన్ పార్కు నివాసానికి చేరుకున్నారు. ఆ ప్రాంతంలోని దారులన్నీ కంటైనర్లు అడ్డుపెట్టి మూసివేసి, ఇమ్రాన్ ఇంటిని ముట్టడించారు. పోలీసుల చర్యలను ప్రతిఘటించడానికి ఇమ్రాన్ సారథ్యంలోని పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ కార్యకర్తలు సైతం పెద్దసంఖ్యలో అక్కడికి చొచ్చుకొని వచ్చారు. పీటీఐ కార్యకర్తలను చెదరగొట్టేందుకు బాష్పవాయువు, జల ఫిరంగులను పోలీసులు ప్రయోగించారు. ప్రతిగా కార్యకర్తలు పోలీసుల పైకి రాళ్లు, ఇటుకలు విసిరారు. కర్రలతోనూ దాడికి దిగారు. ఈ పరస్పర దాడుల్లో కొంతమంది పోలీసు అధికారులు, పీటీఐ కార్యకర్తలు గాయపడ్డారు.

## విశాఖ నుంచే పాలన..

(మొదటిపేజీ తరువాయి)

ఉందని తెలుస్తోంది. కాగా, బడ్జెట్ సమావేశాలు మంగళవారం ప్రారంభం కాగా.. ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు.. గత నాలుగేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, రాష్ట్ర అభివృద్ధి, చేపట్టిన ప్రాజెక్టులు తదితర అంశాలు ప్రస్తావించారు. ఇక, ఇవాళ గవర్నర్ ప్రసంగాన్ని ధన్యవాద తీర్మానంపై చర్చ తర్వాత సీఎం వైఎస్ జగన్ సమాధానం ఇవ్వనున్నారు.

## అసెంబ్లీ నుంచి 13 మంది శాసనసభ్యుల సస్పెన్షన్

అమరావతి, మార్చి 15 (మనం న్యూస్): శాసనసభ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నారంటూ 12 మంది టీడీపీ ఎమ్మెల్యేలు, వైకాపా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని స్పీకర్ తమ్మినేని సీతారామ్ సస్పెండ్ చేశారు. సస్పెండైన టీడీపీ ఎమ్మెల్యేల్లో బెందాళం అశోక్, కింజరాపు అచ్చెన్నాయుడు, ఆదిరెడ్డి భవాని, నిమ్మకాయల చినరాజప్ప, గణబాబు, పయ్యావుల కేశవ్, గద్దె రామ్మోహన్, నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, డోలా బాల వీరాంజనేయస్వామి ఉన్నారు. వీరిలో పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యేవరకు.. మిగిలిన వారిని ఈ ఒక్కరోజుకి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

**నేను చేసిన తప్పేంటి?: స్పీకర్ పోడియం వద్ద కోటంరెడ్డి నిరసన**

తన నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించాలని కోరితే తనను సభ నుంచి సస్పెండ్ చేయడమేంటని వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. సస్పెండ్ చేసినట్లు స్పీకర్ ప్రకటించిన తర్వాత ఆయన పోడియం వద్ద ఆందోళనకు దిగారు. దౌర్జన్యంగా తనను సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను చేసిన తప్పేంటో చెప్పాలంటూ నినాదాలు చేశారు.

## ప్రగతిలో ఏపీ నెంబర్ 1

(మొదటిపేజీ తరువాయి)

తలసరి ఆదాయం ఎక్కువ అని ఆయన చెప్పారు. ఏపీ అభివృద్ధి 16.2 శాతం నమోదైనట్లు ప్రకటించారు. విద్య, ఆరోగ్య రంగాల్లో అనుహ్య అభివృద్ధి సాధించామన్నారు. శిశు మరణాలు గణనీయంగా తగ్గాయి అని తెలిపారు. ఈ సారి రూ.13.17 కోట్లు జీఎస్‌డీపీ నమోదైందని విజయ్‌కుమార్ వెల్లడించారు. గతంతో పోల్చితే రూ.1.18 లక్షల కోట్లు జీఎస్‌డీపీ పెరిగిందని వివరించారు. ఇక, వ్యవసాయంలో 13.18 శాతం, పరిశ్రమలలో 16.36 శాతం, సేవా రంగంలో 18.91 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. 36 శాతం కంట్రీబ్యూషన్ వ్యవసాయం నుంచి వస్తోందన్నారు.

## సభ నుంచి సరే.. ప్రశ్నించే గొంతుల్ని సస్పెండ్ చేయగలరా?

అక్రమ ప్రాజెక్టులపై నోరు మెదపడం లేదు.మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం భయపడి సస్పెండ్ చేసింది. అప్పర్ భద్ర ప్రాజెక్టు పూర్తయితే కర్నూలు, అనంతపురం జిల్లాలు ఏం కావాలి..? రాయలసీమ జిల్లాల భూములు శాశ్వతంగా బీడు మారే ప్రమాదాన్ని ఈ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవట్లేదు. గవర్నర్ చేత ప్రభుత్వం చెప్పించిన అసత్యాలని మాత్రమే మేం ఎత్తి చూపాం. మాజీ గవర్నర్లు, మండలి ఛైర్మన్ షరీఫులను ఘోరంగా అవమానించిన వైసీపీ నేతలా మాకు నీతులు చెప్పేది. మంత్రి చెప్పే బుర్రకథలు వినేందుకు ఎవ్వరూ సిద్ధంగా లేరు. టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. నా సీట్లో నుంచి కదలని నన్ను సస్పెండ్ చేయటం ఆశ్చర్యం కలిగిస్తోంది. సింహం సింగిల్‌గా వస్తుందని చెప్పుకునే వారు మా సభ్యులకు సమాధానం చెప్పలేక సస్పెన్షన్ మార్గం ఎంచుకుంటున్నారు. గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం చెప్పించిన అసత్యాలు అసెంబ్లీలో ఆధారాలతో సహా ఎండగడతామనే మమ్మల్ని సస్పెండ్ చేశారు.రానున్న రోజుల్లో అసెంబ్లీలో మళ్లీ అడుగు పెట్టలేని విధంగా జగనుకి బుద్ధి చెప్తాం అన్నారు రామానాయుడు.

## వైద్య నియామకాలకు స్పెషల్ మెడికల్ బోర్డు ఏర్పాటు

ఉత్తర్వులు జారీ చేసింది. 17 పోస్టులతో బోర్డును చేసింది ఏపీ ప్రభుత్వం. ఈ బోర్డుకు చైర్మన్‌గా వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మెంబర్ సెక్రటరీగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి, మెంబర్గా వైద్య ఆరోగ్య శాఖ నుండి జేడీ(అడ్మిన్) స్థాయి అధికారిని ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు వైద్యులు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది నియామకంలో తలమునకలవుతున్న రాష్ట్ర, జోనల్, జిల్లా స్థాయి అధికారులకు వెసులుబాటు కల్పిస్తూ ఏపీ మెడికల్ సర్వీసెస్ బోర్డు ఏర్పాటు చేసింది ప్రభుత్వం. బోర్డు ఏర్పాటుతో హెచ్వోడీ, జోనల్,. జిల్లా స్థాయి ఆసుపత్రులపై మరింత దృష్టిని కేంద్రీకరించే వీలుంటుంది. ఎప్పుడు ఏర్పడిన ఖాళీలను అప్పుడే నియమించేలా ఇప్పటికే సీఎం జగన్ ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగానే ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు ఏర్పాటు చేశారు.

## వారు కూడా రావాలి

అమరావతి, మార్చి 15 (మనం న్యూస్): ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్వహించే సమావేశాలకు సూర్యనారాయణ నేతృత్వంలోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని కూడా ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఉద్యోగుల బకాయిలకు సంబంధించి ఇటీవల చర్చలు జరిపిన మంత్రివర్గ ఉప సంఘం.. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని ఆహ్వానించలేదు. దీనిపై ఏపీజీఈఏ అధ్యక్షుడు సూర్యనారాయణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఉద్యోగులతో చర్చలకు ప్రభుత్వం తమను ఆహ్వానించడం లేదని, పిలిచే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సూర్యనారాయణ వాదనలు పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. సమావేశాలకు ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని కూడా ఆహ్వానించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు ఇచ్చేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ గవర్నర్‌ను కలిసినప్పటి నుంచి ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై రాష్ట్రప్రభుత్వం గుర్రుగా ఉంది. సంఘాన్ని ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని నోటీసులు కూడా ఇచ్చింది. అయితే, దీనిపై సూర్యనారాయణ కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.

## నిజాలు కచ్చితంగా బయటకు రావాలి

పులివెందుల, మార్చి 15 (మనం న్యూస్): తన తండ్రి, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డిని ఎవరు హత్య చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని ఆయన కుమార్తె సునీతారెడ్డి అన్నారు. ఈ కేసులో నిజాలు కచ్చితంగా బయటకు రావాలని చెప్పారు. వివేకా వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ జిల్లా పులివెందులలోని ఆయన ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం సునీత మీడియాతో మాట్లాడారు. ''కొందరు వ్యక్తులు దర్యాప్తు సంస్థలను ప్రభావితం చేసేలా వ్యవహరిస్తున్నారు. నాకు తెలిసిన విషయాలన్నీ సీబీఐకి డాక్యుమెంట్లలో రూపంలో సమర్పించా. కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేస్తున్నానని నాకు కూడా తెలుసు. హత్య కేసులో ప్రమేయం ఉందని నమ్ముతున్నందునే సీబీఐకి అన్ని విషయాలు తెలియజేస్తున్నా. నాన్న హత్యపై గతంలో కొందరు తేలిగ్గా మాట్లాడారు. కడప, కర్నూలు వంటి ప్రాంతాల్లో ఇలాంటివి మామూలే కదమ్మా అన్నారు. నాన్నను ఎవరు హత్య చేశారో తెలుసుకోకుండా ఎలా వదిలిపెట్టగలను?'' అని సునీత వ్యాఖ్యానించారు.

# రోగి కార్చే కన్నీటి బొట్టు విలువైనది..!!

## -టీబీ రోగులను దత్తత తీసుకుని ఆదరించాలి

## -సమిష్టి కృషికి విజయావకాశాలు

## -తహశీల్దారు భీమేశ్వరరావు



కురబలకోట, మార్చి 15, మనం న్యూస్: నిస్సహాయ స్థితిలో రోగి కార్చే కన్నీటి బొట్టు సప్త సముద్రాలలోని నీటి కన్నా విలువైనదనిస్వామి వివేకానంద ఏనాడో చెప్పారని టీబీ వ్యాధి గ్రస్తులను ఆదుకోడానికి పెద్ద మనసుతో దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కురబలకోట తహశీల్దారు ఎం. భీమేశ్వరరావు. వైద్యాధికారి కె. శ్రీధర్ కోరారు. టీబీతో బాధపడుతున్న ఇద్దరి బాధితులను కురబలకోట తహశీల్దారు ఎం. బీమేశ్వరరావు, ఆర్ఐ సుగుణ బుధవారం దత్తత తీసుకున్నారు. నిక్షయ్ పోషణ యోజన కింద బాధితులకు పౌష్టిక ఆహారం అందజేయడానికి అవసరమగు రూ. 6 వేలును వైద్యాధికారికి అందజేశారు. దీని ద్వారా నిర్ధారిత బాధితులకు ఆరు నెలల దీని ద్వారా నిర్ధారిత బాధితులకు ఆరు నెలల పాటు పౌష్టిక ఆహారం అందజేయడం జరుగుతుందని మండల వైద్యాధికారి కె. శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి ముక్త్ భారత్ అభియాన్ కింద దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల బాగస్వామ్యం ఉంటే టీబీని త్వరిత గతిననిర్మూలించ వచ్చున్నారు. సమిష్టి కృషితో విజయం త్వరిత గతిన సాధ్యమన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2025 నాటికి టీబీని నియంత్రించాలన్న లక్ష్యాన్ని చేరుకోడానికి ప్రతి ఒక్కరూ మానవతా దృక్పధంతో ముందుకు రావాలన్నారు. ఆరునెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీ కూడా నయం కాగలదన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ దిలీప్ కుమార్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ భూములను దుర్వినియోగ పరచడం చాలా బాధాకరం

## జనసేన పార్టీ మండల కాపు నాయకులు ఆవుల శాంతమూర్తి



బంగారుపాలెం, మార్చి 15, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా, గ్వ్ బంగారుపాళ్యం మండలం, మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ పక్కన గల 15 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడం పై జనసేన పార్టీ ఖండిస్తుంది. జనసేన పార్టీ మండల కాపు నాయకులు ఆవుల శాంతమూర్తి బుధవారం మధ్యాహ్నం మండల తాసిల్దార్ కార్యాలయం నందు డిటి శివకుమార్ కు వీఆర్వో పునీతు.వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత 30 సంవత్సరాలకు పైగా బస్టాండ్ సౌకర్యార్థం పోలీస్ స్టేషన్ పక్కన గల ఆర్టీసీ బస్టాండ్ నిర్మించడం జరిగిందని, ప్రభుత్వం దీనిని పట్టించుకోకుండా వదిలేసిందని, టిడిపి హయాంలో చేపట్టిన ఈ బస్టాండ్ సముదాయాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆయన మీడియా ముందు వాపోయారు. ఈనెల 16వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు బస్టాండ్ ను 15 సంవత్సరములు లీజు పద్ధతిన వేలం వేస్తామని, పలమనేరు డిపో మేనేజర్ రామకృష్ణ తెలపడం, నోటీసులు జారీ చేయడం వంటి పనులు మానుకోకపోతే రాస్తారోకోలు,బంద్ లు నిర్వహిస్తామని, శాంతమూర్తి తెలియజేశారు. ప్రస్తుతం బస్టాండు లేకపోయినా రోడ్డుపైనే బస్సులు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగించిన, అక్కడ బస్సులు ఎక్కే ప్రజలు ఎండకు ఊర్వలేక గంటల తరబడి బస్సుల కోసం నిలబడే విధానం చూస్తుంటే ఎవరికైనా మనసు కలుగుతుందని, ప్రభుత్వం వెంటనే టెండర్ను రద్దు చేయాలని, లేదంటే ధర్నా చేపడం ఖాయమని మండల కాపు నాయకులు శాంతమూర్తి తెలియజేశారు.

# ప్రభుత్వంపై విపక్షాలు మండిపాటు



బంగారుపాలెం, మార్చి 15, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా, బంగారుపాలెం మండల కేంద్రంలో టిడిపి కార్యాలయంలో,బుధవారం ఉదయం మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు భాష్యం వంశీ బుధవారం మాట్లాడుతూ, మార్చి 16వ తేదీ ఉదయం 11 గంటలకు ఏపీఎస్ఆర్టీసీ పలమనేర్ డిపో మేనేజర్ రామకృష్ణ, బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ పక్కన గల ఆర్టీసీ బస్టాండ్ ను 15 సంవత్సరాలకు గానూ లీజు పద్ధతిని మానుకోవాలని, లేకుంటే టీడీపీ ఆధ్వర్యంలో రాస్తారోకోలు ధర్నాలు, చేపడతామని, బంద్ లు నిర్వహిస్తామని పత్రికా ముఖంగా,మీడియా ముందు, వంశీ తెలియజేశారు. టిడిపి హయాంలో నిర్వహించిన ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను వేలం వేయడం తగదని, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, స్కూల్ పిల్లలు, బస్టాండ్ లేక, మరుగుదొడ్లు లేక, ప్రజలు నానా అవస్తలు పడుతుంటే లీజు పద్ధతిలో వేలం వేస్తానని పలమనేర్ డిపో మేనేజర్ రామకృష్ణ నోటీసు ప్రకటించడం మానుకోవాలని తెలియజేశారు.మండలంలోని టిడిపి నాయకులు 16వ తేదీ ఉదయం 11 గంటలకు వేలం వేస్తే ధర్నా చేపట్టడం ఖాయమని మండల టిడిపి నాయకులు వెంకటగిరి కవి, చంద్రశేఖర్, కాంతారావు, పలువురు టిడిపి నాయకులు తెలియజేశారు.

## ఏప్రిల్ 3 నుండి 5వ తేదీ వరకు

# తిరుమల శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు




తిరుమల,మార్చి 15, మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 3 నుండి 5వ తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి.ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీ. ఏప్రిల్ 3వ తేదీన ఉదయం 7 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేశారు. ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు. రెండవరోజు ఏప్రిల్ 4న శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామివారు ఉదయం 8 నుండి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 5న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు.వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ.వసంతోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 4న అష్టదళ పాదపద్మారాధన, ఏప్రిల్ 3 నుండి 5వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

# వాణిజ్య సముదాయంతో కార్పొరేషన్‌కి ఆదాయం

## కమిషనర్ అనుపమ

తిరుపతి, మార్చి 15, మనం న్యూస్: తిరుపతి కపిలతీర్థం నంది సర్కిల్ వద్ద నిర్మిస్తున్న వాణిజ్య సముదాయల భవనాన్ని బుధవారం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, స్మార్ట్ సిటీ ఎండి అనుపమ అంజలి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ అనుపమ మాట్లాడుతూ మరో నెలలోపు ఈ వాణిజ్య సముదాయ భవనాన్ని పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందన్నారు. రెండు కోట్ల రూపాయాల వ్యయంతో పది వేల





చదరపు అడగుల విస్తీర్ణంలో మూడు అంతస్థుల భవనాన్ని నిర్మించి నగరపాలక సంస్థకు ఆదాయం వచ్చేలా అద్దెకివ్వడం జరుగుతుందన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ కి ఆదాయ వనరులు పెంచేందుకు మరిన్ని వాణిజ్య సముదాయాల రూపకల్పనకు ప్రయత్నిస్తున్నట్లు ఆమె తెలిపారు. తుది దశ నిర్మాణంలో వున్న భవనపు పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచనలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ ప్రతినిధి భాలాజీ పాల్గొన్నారు.

# బాషలలో తార్కిక ఒప్పంద వ్యవస్థపై రెండవ రోజు కార్యక్రమం




కుప్పం, మార్చి 15, మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయం ద్రవిడియన్ కాంపుటేషనల్ లింగ్విస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో భారతీయ భాషలలో తార్కిక ఒప్పంద వ్యవస్థ'' అనే అంశంపై మూడు రోజుల కార్యశాల (వర్క్షాపు)ను భారతీయ భాషా సమితి, విద్యామంత్రిత్వ శాఖ, భారతప్రభుత్వం వారి సౌజన్యంతో బుధవారం రెండవ రోజు ల్వింగిస్టిక్స్ విభాగం సెమినారు హాలులో ప్రారంభించారు. రెండవ రోజు డా.వి.పళని సంస్కృత భాషకు తెలుగు భాషకు గల సారూప్యతలను, భాషా భేధాలను, సంస్కృత యొక్క పలుకుబడి ఏ విధంగా తెలుగు భాషపై పడిరది ఎందుకు ఇతర భాషల పదాలను మనం వాడుక తెలుగు భాషలో ఎక్కువగా వినియోగిస్తున్నామని అన్నారు. ఈ వినియోగము వలన తెలుగు భాష యొక్క ఉనికి ఏవిధంగా ప్రమాదంలో పడుతున్నది, వీటిని ఎలా అధిగమించాలని చాలా సోదాహరణలతో విశేషణాత్మకంగా వివరించారు.అనంతరం తమిళ విశ్వవిద్యాలయం నుండి విచ్చేసిన డా.యస్.కర్పగం భారతీయ శాస్త్రీయ సంగీతంలోని వివిధ రకాలు వాటిని ఏఏ కాలాల్లో ఎవరు ప్రోత్సహించారు మొత్తం భారతదేశంలో గల సంగీత రకాలు, అవి భారతీయ జీవన విధానంలో ప్రజలతో ఎలా మమేకం అయినవి, భారతీయ కలలను ప్రోత్సహించిన రాజ వంశాలు, సంగీత కలామతల్లికి తమ జీవితాన్ని అంకితం చేసిన ఎందరో వాగ్గేయకారులు, పండితులు వారు చేసిన సేవలను ఉదాహరణలతో వివరించారు. అలాగే డా.కర్పగమ్ వద్ద పరిశోధన చేస్తున్న కుమారి రూబవతి వారి



ఆచార్యులసూచనల మేరకు కొన్ని కీర్తనలకు నృత్యరీతులను ప్రదర్శించారు. మధ్యాహ్నం జరిగిన చర్చాగోష్టిలో డా.తారీఖ్ ఖాన్, కేంద్రీయ భారతీయ భాషల సంస్థ, మైసూరు వారు ప్రసంగిస్తూ.. జాతీయ అనువాద మిషన్లో భాగంగా ప్రస్తుత కాలాన్ని మరియు రాబోతున్న తరాలకు వివిధ రకాల పాఠ్యాంశాలకు సంబంధించిన అనువాదాల ఆవశ్యకతను ఈ అనువాదాల వలన కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యశాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా ద్రవిడియన్ కాంపుటేషనల్ లింగ్విస్టిక్స్ శాఖాధ్యక్షులు ఆచార్య గణేషన్ అంబేద్కర్ మరియు కోఆర్డినేటర్స్ ఆచార్య ఎం.సి.కేశవమూర్తి డా.ప్రసాద్ నాయక్ నిర్వహించడం పట్ల శ్రోతలు విశ్వవిద్యాలయ అధికారులు మరియు పి ఆర్ ఓ దుర్గ ప్రవీణ్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కుప్పంలో దంచికోడుతున్న పొగమంచు



కుప్పం, మార్చి 15, మనం న్యూస్ : కుప్పం మండలం లో బుధవారం ఉదయంపొగమంచు దంచికొడుతోంది. ఉదయం 8 గంటలుఅవుతున్నా దట్టమైన పొగమంచుతో వాహనదారులు,ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. ఉదయం సమయంలో మంచు, మధ్యాహ్నంసమయంలో ఎండవేడిమితో వృద్ధులు, చంటిబిడ్డలు ఇండ్లకేపరిమితమవుతున్నారు. సాధారణంగా ఫిబ్రవరి నెలలోనేమంచు కురవడం ఆగిపోతుంది. అయితే మార్చి నెల 15వతారీకున కూడా తీవ్రమైన మంచు ఉండటం వింతగాఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజుఒ వైపు మంచు, మరోవైపు వేసవి ఎండతో పంటలకు చీడలుఎక్కువైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# హృదయాలను హత్తుకుంటున్న సోనూసూద్ ఆర్ట్



కుప్పం, మార్చి 15, మనం న్యూస్ : గుడిపల్లి మండలానికి చెందిన పురుషోత్తం ప్రముఖసినీ నటుడు, కరోనా సమయంలో తన దయహృదయాన్ని చాటి చెప్పిన రియల్ హీరో సోనుసూద్‌పై అభిమానంతో వేసిన డైమెన్షనల్ ఆర్ట్ అందరిమనసులను హత్తుకునేలా వేశాడు. ఎన్నో చిత్రాల నువివిధ పద్ధతులతో వేసిన పురుషోత్తం ఈసారిడైమెన్షనల్ ఆర్ట్ తో మరోసారి ఆకట్టుకున్నాడు.

# స్వయం సంఘాల రుణమేళా

## - సప్తగిరి గ్రామీణ బ్యాంకు



తొట్టంబేడు, మార్చి 15, మనం న్యూస్: సప్తగిరి గ్రామీణ బ్యాంకు తొట్టంబేడు బ్రాంచి నందు స్వయం సహాయక సంఘాలకు రుణ వితరణ కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకు రీజనల్ మేనేజర్ జి.జయ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఎస్.హెచ్.జీ రుణ మేళా నిర్వహించడం ఆనందంగా ఉందని సప్తగిరి గ్రామీణ బ్యాంకులో మహిళా ఖాతాదారుల సంఖ్య అధికముగా ఉందని బ్యాంకు ఆర్థికంగా విజయం సాదించడంలో మహిళల పాత్రే ప్రధానమని కొనియాడారు.మహిళా ఖాతాదారులకి ప్రత్యేక సేవలందించేందుకు తాము ప్రతేక్యంగా కొన్ని బ్యాంకు శాఖలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.గత 30 రోజుల వ్యవధిలో బ్యాంకు వారి తిరుపతి రీజియన్ పరిదిలో 125 కోట్ల రూపాయల మేర స్వయం సహాయక సంఘాలకు రుణ వితరణ జరిపినట్లు వివరించారు.స్వయం సహాయక సంఘాలు మినిట్స్ రిజల్యూషన్ లని, అలాగే కంతుల వారి జరిపే రేపేమెంట్ లను సక్రమంగా చూస్కోవలని మోసపూరిత వ్యవహారాలకు ఆస్కారం లేనివిధంగా అన్ని రంగాలలో చురుకుగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసి వారి ఆర్థికాభివృద్ధి ఆకాంక్షించారు.కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ దినేష్, బ్యాంకు ఇతర శాఖల అధికారులు,ఖాతాదారులు పాల్గొన్నారు

# బంగారుపాళ్యం బస్టాండ్ టెండర్లు వేయడం అవాస్తవం

## పలమనేర్ డిపో మేనేజర్ రామకృష్ణ



బంగారుపాలెం, మార్చి 15, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం నందు పోలీస్ స్టేషన్ పక్కనగల ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణంలో ఉన్న అక్కడ అభివృద్ధి చెందని కారణంగా, అచట అభివృద్ధి, సూచనల మేరకు, మార్చి 16వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు, ప్రజల వద్ద స్పందన ఏ విధంగా ఉంటుందని, సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని పలమనేరు డిపో మేనేజర్ రామకృష్ణ పత్రికా విలేకరుల ముందు బుధవారం తెలియజేశారు. బంగారుపాళ్యం మండలంలోని ప్రజలు పాల్గొని బస్టాండ్ తగ్గ సూచనలు ఇవ్వాలని ప్రస్తుతం ఉన్న బస్టాండ్ దగ్గర వ్యాపారస్తులతో మేము ఏమాత్రం కుమ్మక్కు కాలేదని, ప్రజల సూచనల మేరకే తిరిగి త్వరలో బస్టాండ్ ను పునః ప్రారంభిస్తామని తెలియజేశారు.

# శ్రీ తాళ్లపాక అన్నమయ్య 520వ వర్ధంతి కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ

## మార్చి 18 నుండి 21వ తేదీవరకు తిరుపతి, తిరుమల, తాళ్లపాకలో కార్యక్రమాలు

తిరుపతి (టీటీడీ),మార్చి 15, మనం న్యూస్: పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి520వవర్ధంతి కార్యక్రమాల పోస్టర్లను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి బుధవారం తిరుపతిపరిపాలన భవనంలోని తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో మార్చి 18 నుండి 21వ తేదీవరకు తిరుమల, తిరుపతితోపాటుఅన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాకలో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో శ్రీమతి సదా భార్గవి, ఎఫ్ఏసిఏవో బాలాజీ, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాలరావు, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డా. విభీషణశర్మ పాల్గొన్నారు.

తిరుమలలో.... మార్చి 18వ తేదీన సాయంత్రం 6 గంటలకు తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో ప్రముఖ కళాకారులతో ''సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం'' నిర్వహిస్తారు.



తిరుపతిలో....మార్చి 17న

అలిపిరిలో మెట్లోత్సవం తిరుపతిలోని అలిపిరి పాదాలమండపంవద్ద మార్చి 17వ తేదీ ఉదయం 6 గంటలకు మెట్లోత్సవంవైభవంగా జరుగనుంది.

అన్నమాచార్య కళామందిరంలో...

తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో మార్చి 18న సప్తగిరి సంకీర్తనల గోష్ఠిగానం నిర్వహిస్తారు. మార్చి 19 నుండి 21వ తేదీ వరకు సాహితీ సదస్సులు, సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటలవరకు సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయి.

మహతి ఆడిటోరియంలో...

మహతి ఆడిటోరియంలో మార్చి 18 నుండి 21వ తేదీవరకు సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటలవరకు సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమాల్లో సుప్రసిద్ధ సంగీత, నృత్య కళాకారులు పాల్గొంటారు.

తాళ్లపాకలో ...

మార్చి 18 నుండి 21వ తేదీవరకు తాళ్లపాకలోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమయ్యవిగ్రహంవద్ద సాయంత్రం 6.30 నుండి రాత్రి 9.30 గంటలవరకు సంగీతం, హరికథ కార్యక్రమాలు జరుగనున్నాయి.

# 108 జంటల పుణ్య దంపతులు

# పూజలో పాల్గొనే మహా అద్భుత అవకాశం

కూడేరు మార్చి 15 (మనం న్యూస్: మండల పరిధిలోని కలగళ్ల గ్రామానికి కూతవేటు దూరంలో ఉంటూ ఎటువంటి పూజాది కార్యక్రమాలు నోచుకోకుండా గత నాలుగు ఐదు వందల సంవత్సరాల నుంచి నిర్మానుషంగా ఉంటూ నిర్జీవంగా ఉంటూ గ్రామ ప్రజలచే కేవలం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అని పేరుకు మాత్రమే పిలువబడుతూ ఆ మహానుభావునికి సంబంధించిన గుడి స్థలంలో గ్రామ ప్రజలంతా తమ పొలాలకు వెళుతూ కూడా కనీసం పొలాలకు పనులకు వెళ్లేటప్పుడు కానీ తిరిగి వచ్చేటప్పుడు కానీ చేతులెత్తి ఒక్క మారైన మొక్కిన దాఖలాలు లేవు అటువంటి దేవస్థానాన్ని గ్రామంలో ఉండే శివ స్వాముల సహకారంతో ఎక్కడో ఊరు కాని ఊరు ఓ కావడి స్వామి వచ్చి ఈ ఆలయాన్ని ఏ విధంగానైనా పునర్నిర్మించి పునర్జీవనం చేసి కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామికి విశేష పూజాది కార్యక్రమాలు అందేటట్టు చూడాలని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి సంకల్పంతో ఈ మహా కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సహకారంతో తన భుజస్కంధాలపై వేసుకొని సుబ్రహ్మణ్యస్వామి ప్రియ కావడి అయిన ఆ పాల కావడిని బిక్ష కావడిగా మార్చుకొని 2022 జనవరిలో వచ్చిన ముక్కోటి ఏకాదశి పర్వదినం నుంచి ప్రతి గ్రామానికి వెళుతూ వెళ్లిన ప్రతి గ్రామం నందు గడపగడపకు వెళ్లి మాతాభిక్షాందేహి అని దాదాపు 121 గ్రామాలు తిరుగుతూ భిక్షను అర్పించి స్వీకరించి ఈ ఆలయానికి ధన ధాన్య రూపేనా సేకరించి ప్రోగు చేసి ఆలయ పునర్నిర్మాణానికి ఉపక్రమించడం జరుగుతున్నది ఈ నిర్మాణం గ్రామ ప్రజలందరి సహకారంతో మరియు ఈ బిక్ష కావడలు తిరుగుతున్న తిరిగినా గ్రామాల ప్రజల సహకారంతో 2023 మే నెల 12వ తారీకు ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల మధ్య శ్రీ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవం జరిగే విధంగా ఆర్యులు భాగవతోత్ములు నిర్ణయించడం



జరిగింది. కావున ఈ కార్యక్రమానికి ఏ ఒక్కరో కర్తలుగా కూర్చోకుండా 108 పుణ్య దంపతుల జంటలను కర్తలుగా కూర్చోబెట్టి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవం జరుపవలెనని సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి మేనల్లుడైన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి సంకల్పం ఈ సంకల్పం కూడా ఆయన ఈ ఆలయానికి అగ్ని మూలలో పుట్టలో కొలువై ఈ ఆలయానికి ఆస్థాన దైవమై ఉన్నాడు కావున ఈ మహా సంకల్పం గ్రామ పెద్దల సహకారంతో కార్యరూపం చేయ తలంచినాము అని తెలుపుటకు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాం కావున భాగవతోత్ములారా భక్తాదులారా మనకు ఎన్ని జన్మల పుణ్యమో మన తల్లిదండ్రులు మన తాత ముత్తాతలు మన గోత్రనామాలు చెప్పే ఇంతకు పూర్వం ఏ మహా పురుషులో చేసిన పుణ్యఫలంగా మనకు ఇప్పుడు ఈ అవకాశం దక్కుతున్నది మనము చేసే ఈ పుణ్యకార్యం కొన్ని వేల సంవత్సరాలు ఎంతోమంది భక్తులను భగవంతుని వైపు మళ్లించిన వారమవుతాం అంతేకాకుండా మనము నూతన ఆలయం నిర్మించడమే కాక పురాతన ఆలయాన్ని పునర్నిమించి పునర్జీవనం చేసి ఎంతో పుణ్యవంతులై నారాయణ లోకాన్ని ఆ వైకుంఠాన్ని పొంది విష్ణు సాంగత్యం నుందుటకు మార్గాన్ని సుగుమమం చేసుకున్న వారం అవుతాము కావున భాగవతోత్తములారా ఈ మంచి అవకాశాన్ని హిందూ మతం హితం కోరే భక్తాదులు మన గుడులు మరుగున పడకుండా వాటిని భావితరాలకు అందించాలనుకుని భగవంతునిపైన ప్రగాఢ విశ్వాసంతో ఈ ఆలయ శంకుస్థాపనలో పుణ్య దంపతులుగా స్థానం సంపాదించుకుంటారని కొండంత ఆశతో ఊరూరా బిక్ష కావడి మోస్తూ గ్రామ ప్రజల సహకారంతో భజనలు చేస్తూ మిమ్ములను ఆహ్వానం పలుకుతూ ప్రార్థన పాల్గొనదలచిన భక్తాదులు కావడి స్వామి సెల్ నెంబర్ 939 88 88 792 నకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకొని ఈ మహా సంకల్పంలో భాగస్వాములు అవుతారని ప్రార్థన మరియు ఈ ఆలయ నిర్మాణంలో ఒక రాయికో ఒక ఇటుకకో పిటికెడు ఇసుకకో చారెడు సిమెంట్ కో ఒకరోజు ఆలయ నిర్మాణ కార్మికుని కూలికో ఉపయోగపడేటట్టు ధన ధాన్య రూపేనా సమర్పించి ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వాములై మీ చేత మరికొంతమంది భక్తాదుల్ని భాగస్వాములను చేసి మీ జన్మ లను వారి జన్మలను తరింప చేసుకుంటారని ప్రార్థన ముఖ్య గమనిక మీరు ఇచ్చే ధనధాన్యాలకు తప్పనిసరిగా ఏదో ఒక రూపకంగా రసీదు తీసుకొనవలెను ఇటువంటి రసీదు తీసుకొనకపోతే మీరు ఇచ్చిన ధనధాన్యాలు దైవములోకి లెక్కకు ఎక్క వని ప్రార్థన ఇట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమి టీ కలగళ్ల గ్రామం కూడేరు మండలం అనంతపురం జిల్లా

## ఉందిలే మంచి కాలం...!

- పీహెచ్ సీల్లో ఖరీదైన పరీక్షలు
- 63 రకాల టెస్టులకు శ్రీకారం
- కార్పొరేట్ అస్పత్రులకు ధీటుగా

ముదిగుబ్బ మార్చి 15, మనం న్యూస్ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఖరీదైన వైద్యంతో పాటు ఖరీదైన వైద్య, ఆరోగ్య పరీక్షలు అందుబాటులోకి తేవాలన్న కృత నిశ్చయంతో సర్కారు అడుగులు వేస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు అన్ని రకాల వైద్య, ఆరోగ్య పరీక్షలను ఏపీ సర్కార్ అందుబాటులోకి తెచ్చి అందరికీ ఆరోగ్యం సేవలు అందేలా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే గతంలో పెద్ద నగరాల్లోని జిల్లా కేంద్ర సర్వజన ఆసుపత్రులు, పట్టణాల్లోని ఏరియా ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉండే అన్నిరకాల ఆరోగ్య పరీక్షలను ప్రభుత్వం ఇకపై పీ హెచ్ సి ల్లో సగటు మనిషికి అందుబాటులోకి తెచ్చింది. అన్ని రకాలైన ఆరోగ్య పరీక్షలన్నీ ఇకనుండి సర్వజన, ఏరియా ఆసుపత్రుల్లో అందుబాటులోకి తెచ్చిన విధంగా పల్లెల్లో కూడా ఈ సేవలు ఇక నుండి లభ్యం కానున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా అన్ని రకాలైన ఆరోగ్య పరీక్షలు అధునాతమైన పరికరాలతో టెస్టులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. గతంలో కేవలం 16 రకాల ఆరోగ్య పరీక్షలను పిహెచ్ సీ ల్లో అందుబాటులో ఉండేవి. అయితే ప్రభుత్వం మారుమూల ప్రాంతాల్లో సైతం ఆరోగ్య పరీక్షల సేవలు అందుబాటులోకి తేవడం కోసం కృషి చేస్తోంది. దీంతో 63 రకాల ఆరోగ్య పరీక్షలు ఇకనుండి అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు ఇదివరకే రాష్ట్ర వ్యాప్తంగా పీ హెచ్ సీ ల్లో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లకు ప్రభుత్వం 22 రోజులపాటు శిక్షణ ఇచ్చినట్లు తెలిసింది. ప్రైవేట్ ఆసుపత్రిలో వెళ్లి అన్ని రకాల జబ్బులకు సంబంధించి వైద్య ఆరోగ్య పరీక్షల కోసం వేలాది రూపాయలు ఖర్చయ్యేవి. దీంతో పేద మధ్యతరగతి వర్గాల ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు. ఇకనుండి ఆ సమస్యలకు సర్కారు చెక్ పెట్టినట్లయింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా అన్ని రకాల ఆరోగ్య వైద్య పరీక్షలు అందుబాటు తెచ్చి అందరికీ ఆరోగ్యం అందించాలని దృఢ నిశ్చయంతో ముందుకు సాగుతోంది. దీంతో మారుమూల పల్లెలో సైతం అన్ని రకాల జబ్బులకు వైద్య సేవలతో పాటు అన్ని రకాలైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు ఎంతో ఖరీదైన అధునాతమైన పరికరాలను ఆయా పీ హెచ్ సీ లకు చేరవేశారు. బయోకెమిస్ట్రీ, ఎలెక్టరో రైట్ ఎనలైజర్, యూరిన్ అనలైసిస్ అనలైజర్ పరికరాలను సమకూ రుస్తోంది. వీటిలో సీఆర్ పీ, ఎస్ జిఓటి, ఎస్ జి పీటి, యుఆర్ఈఏ, హెచ్ బీ, ప్లేట్ లెట్ కౌంట్, సీబీసీ, టోటల్ బ్లడ్ సెల్ కౌంట్, ర్యాండం బ్లడ్ షుగర్, బ్లడ్ యూనియా, హెపటైటీస్, హెచ్ఐవీ, డెంగి, బ్లడ్ క్లాటింగ్ టైప్, థైరాయిడ్, సీరం ప్రోటీన్, కొలెస్ట్రాల్ పరీక్షలు, లివర్, కిడ్నీ పనితీరు లాంటి ఖరీదైన రక్త, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చు. ఇలాంటి పరీక్షలన్నీ బహుశా ఈ నెలాఖరుకల్లా వీటిని అందుబాటులోకి రానున్నాయి

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పి



అనంతపురం. మార్చి 15 మనం న్యూస్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి బుధవారం తనిఖీ చేశారు.స్థానిక ఎస్.ఎస్. బి.ఎన్, కె.ఎస్.ఆర్. కళాశాలల పరీక్షా కేంద్రాలను అయన సందర్శించి బందోబస్తు చర్యలను సమీక్షించారు.సంబంధిత అధికారులతో మాట్లాడి పరీక్షల నిర్వహణ తీరుపై ఆరా తీశారు. మాల్ ప్రాక్టీస్ , తదితర అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌ను ఎప్పటికీ ప్రజలు విశ్వసించరు



అనంతపురం.మార్చి 15 మనం న్యూస్ గత పదేళ్లుగా తాను రాజకీయాలు చేస్తున్నా ప్రజలు తనను గుర్తించడం లేదని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నారని, 10 ఏళ్ళు కాదు 30 ఏళ్ళు అయినా పవన్ కళ్యాణ్ ను ప్రజలు విశ్వసించరని అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం ఎద్దేవా చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని తన చాంబర్ లో నగర మేయర్ మహమ్మద్ వసీం బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ 10 ఏళ్లుగా రాజకీయాలు చేస్తున్నా ఏఒక్క రోజు ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర లేదన్నారు.కనుకనే ప్రజలెవరు పవన్ కళ్యాణ్ వెంట నడవడం లేదన్నారు.అంతేకాక ముస్లిం మైనార్టీలు తనకు మద్దతు ఇవ్వాలని పవన్ కళ్యాణ్ కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్లు ముస్లిం మైనార్టీలకు అందించి విద్య, ఉద్యోగ అవకాశాలలో ప్రాధాన్యత కల్పించారన్నారు. అదేవిధంగా నేడు ముఖ్యమంత్రి వై ఎస్. జగన్ మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు రాజకీయ గుర్తింపును కల్పిస్తున్నారన్నారు. అంతేకాకుండా ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి చేస్తున్న కృషిని గుర్తిస్తున్న ముస్లిం మైనార్టీలు ఎవరూ వైసిపిని వీడి బయటకు వచ్చే పరిస్థితి లేదని అయన స్పష్టం చేశారు. తనకు చిన్న వయసులోనే మేయర్ వంటి పదవి వచ్చిందంటే అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వల్ల మాత్రమే సాధ్యమైందన్నారు. ఆరు నెలలకు ఒకసారి పవన్ కళ్యాణ్ బయటకు వచ్చి నన్ను నమ్మండి అంటే ప్రజలు నమ్మరని సినిమాలు వేరు రాజకీయాలు వేరన్నది పవన్ కళ్యాణ్ గుర్తించాలన్నారు. గత నాలుగేళ్లుగా ప్రజలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు అనునిత్యం ప్రజలలోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. కులాలు మతాల గురించి మాట్లాడే అర్హత పవన్ కళ్యాణ్ కు లేదన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని కులాలు మతాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడమే కాకుండా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు.2024 ఎన్నికల్లో కూడా ప్రజలంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు అబుషాలేహా, సంపంగి రామాంజనేయులు, అనిల్ కుమార్ రెడ్డి, నాయకులు కుల్లాయి స్వామి,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శి యా! రియల్ ఎస్టేట్ రా !



చిలమత్తూరు మార్చి 15 మనం న్యూస్ చిలమత్తూరు మండలం మండలంలో యదేచ్చగా అక్రమ లేఅవుట్లు నిర్మాణాలు రియాల్టర్ల ముసుగులో పంచాయితి అధికారి అక్రమాలకు పాల్పడుతున్నారు అని ,పంచాయతీ కార్యదర్శి అధికారం చేతిలో ఉందని అక్రమ లే అవుట్ ల నిర్మాణ లో భాగంగా సాదుచెట్టి సంఘానికి చెందిన స్మశాన వాటికకు చెందిన భూమిని అక్రమంగా మండల కేంద్రంలోని సంజీవరాయన పల్లి రోడ్డు సమీపంలో గల సర్వే నంబర్ 535-2-96 సెంట్లు మరియు 535-3చ నందు82 సెంట్లు536-1 నందు57 సెంట్లు చిలమత్తూరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ద్వారా తీసుకున్నట్లు సమాచారం... ఇంతక మునుపు ఈ భూమిని విక్రయించిన వ్యక్తి ద్వారా 10 సెంట్లు సాదు శెట్టి సంఘానికి అప్పుడు తాసిల్దార్ సమక్షంలో వెనక్కు రాయించడం జరిగింది ..అయితే ఇప్పుడు అధికారం దుర్వినియోగపరుస్తూ అధికార మదంతో సదరు సంఘ నాయకులను మీకు ఇష్టం వచ్చింది చేసుకోండి అంటూ దుర్భాషలు అడుతు సంబంధిత భూమిని మండల పంచాయతీ కార్యదర్శి అక్రమాలకు పాల్పడ్డారని అధికారిపై బుధవారం నాయకులు సభ్యులు స్థానిక ఎమ్మార్వో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఉన్నత అధికారులు స్ప ందించి చర్యలు చేపడతారా?లేక అవినీతి అధికారికి జై కొడతారా వేచి చూడాలి

## మనిషి అవయవాలు దానం చేయండి




హిందూపురం మార్చి 15 మనం అర్బన్ న్యూస్ :ప్రతి మానవుడు జీవించి మరణించిన మరొకరికి తమ అవయవాలు ఇచ్చి బ్రతికున్న మానవునికి జీవం పోయడానికి ప్రతి ఒక్కరూ తమ అవయవాలు దానం చేయడానికి ముందుకు రావాలని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో చైతన్య స్వచ్ఛంద సంస్థ ఇతర సామాజిక సేవకర్తలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మానవుని అవయవాలు దానం గూర్చి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా గంగిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, క్రిష్టప్ప, ఓ పి డి ఆర్ శ్రీనివాసులు, లైఫ్ వరల్ ఉదయ్ కుమార్, ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి మానవుడు జీవించిన సమయంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మదిలో నిలిచి ఉంటారని అందులో భాగంగానే జీవించిన సమయంలో పాటు మరణించినా కూడా వారి సేవలు స్థిరస్థాయిగా ఉండే విధంగా ఉండడానికి అవకాశం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వివిధ రోగాలకు గురై ఎంతోమంది మృత్యువాత పడుతుంటారని అలాంటి వారికి తమ శరీరంలో ఉన్న అవయవాలు ఇచ్చి ప్రాణాన్ని నిలబెట్టడానికి అవకాశం ఉందన్నారు. ఉదాహరణకు చనిపోయిన వ్యక్తుల కిడ్నీలు, కళ్ళు, గుండె తదితర అవయవాలు బ్రతికున్న వారికి ఇచ్చి వారికి జీవం పోయడానికి అవకాశం ఉందన్నారు సమాజంలో ఎంతో దృఢ సంకల్పంతో వివిధ రకాలుగా దానధర్మాలు చేస్తుంటారని అందులో ప్రధానమైనది తమ శరీరంలో ఉన్న అవయవాలు ఇతరులకు దానం చేస్తే మానవుని మను గడకు సార్థకతమవుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ముందుగానే తమ పూర్తి చిరునామా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## నారా లోకేష్‌కు ధర్మవరం ఎప్పుడూ

# గుర్తుండిపోయేలా పాదయాత్ర సాగాలి

ధర్మవరం. మార్చి 15 మనం న్యూస్ ధర్మవరం నియోజకవర్గంలో చిరస్థాయిగా నిలిచేలా నారా లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగాలని తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర వచ్చే వారం ధర్మవరం నియోజకవర్గానికి చేరుకోనున్న నేపథ్యంలో బుధవారం అయన స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ నారా లోకేష్ ప్రజల కోసం చేస్తున్న పాదయాత్రకు అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా లోకేష్ పాదయాత్ర నాలుగు వందల రోజులు సాగితే.. ధర్మవరం నియోజకవర్గంలో మూడు రోజుల పాటు కొనసాగనుందన్నారు. అయితే రాష్ట్రమంతా పాదయాత్ర ఎలా ఉన్నా.. ధర్మవరంపై అందరి గురి ఉందన్నారు.ఇక్కడ సాగే పాదయాత్ర యువగళం యాత్రకు రాష్ట్రంలో హైలెట్ గా ఉండాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, వార్డు నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చేలా నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. నియోజకవర్గ సమస్యలు లోకేష్ దృష్టికి తీసుకెళ్తే అవి




భవిష్యత్ లో పరిష్కారం అయ్యేందుకు దోహదపడతాయన్నారు. ధర్మవరంలో కనివిని ఎరుగని రీతిలో ఈ పాదయాత్ర జరగాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. భవిష్యత్ లో నారా లోకేష్ కు ధర్మవరం పేరు చెబితే మనల్ని దగ్గరకి తీసుకుని మనం ఏ సమస్య చెప్పినా వెంటనే పరిష్కరించేలా ఉండాలన్నారు. ధర్మవరంలో కార్యకర్తలు ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ వీడలేదన్నారు.ఇక్కడున్నంత బలమైన కార్యకర్తలు రాష్ట్రంలో ఎక్కడా లేరన్నారు. రెండేళ్ల క్రితం ఈ పార్టీ కార్యాలయంలో తాను మరొక ఇద్దరు మాత్రమే ఉన్నారన్నారు. ఆ రోజు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నీ ఏకగ్రీవం చేసుకోవాలని వై సి పి చూసిందన్నారు.కానీ కష్ట కాలంలో కూడా అన్ని చోట్ల అభ్యర్థులను నిలపగలిగామన్నారు.ఇలాగే ధైర్యంగా మనం అడుగులు ముందుకు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మవరంలో మనం రాక్షసులతో పోరాడుతున్నామని.. ఈ యుద్ధంలో దేశం కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలన్నారు. మీతో పాటు నేను కూడా సైనికుడిలా ఉంటానన్నారు. ఇక్కడ కేతిరెడ్డి దౌర్జన్యాలను తట్టుకోలేక చాలా మంది వైసీపీ నాయకులు మన పార్టీ వైపు చూస్తున్నారన్నారు. అయితే కొంత భయంతో ఆగిపోతున్నారన్నారు. ఇలాంటి వారికి ధైర్యం చెప్పి పార్టీలోకి ఆహ్వానించాలన్నారు. కొత్త వారు వస్తే పాతవారికి సరైన ప్రధాన్యం ఉండదన్న అపోహలు వీడాలన్నారు.తెలుగుదేశం పార్టీ ఓ కుటుంబం లాంటిదని, పార్టీలో చిన్నచిన్న విభేధాలు ఉండటం సహజమన్నారు. మన గురి అంతా చంద్రబాబును సీఎం చేయడంపై ఉండాలన్నారు.లోకేష్ పాదయాత్రను దిగ్విజయం చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని శ్రీరామ్ సూచించారు.సమావేశంలో స్థానిక తెలుగుదేశం నాయకులు కమతం కాటమయ్య, పరిసే సుధాకర్, నీలయ్యాగారి ఫణికుమార్, పురుషోత్తం గౌడ్, బోయ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా శ్రీవారి తీర్థవాది

కదిరి మార్చి15 మనం న్యూస్: కదిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం తీర్థవాది కోలాహలంగా సాగింది. ఉదయం నిత్య పూజ హోమం అనంతరం శ్రీదేవి. భూదేవి. సమేత శ్రీవారు ఆలయ ప్రాంగణంలో కొలువుదీరారు. బ్రహ్మోత్సవాలలో సేవలు అందించిన వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది అర్చకులు ఆలయ అధికారులు సిబ్బంది. అర్చకులు. ఆలయ అధికారులు. సిబ్బంది. భక్తులు. శ్రీవారి వెంట నడుస్తూ రంగులు చల్లుకొని ఆనంద వ్యక్తం చేశారు. అనంతరం అమ్మవార్లు. శ్రీవారిని ఆలయ పడమట దిక్కున ఉన్న బృగుతీర్థం వద్దకు చేర్చి. అభిషేకాలు నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణ మధ్య శ్రీ చక్ర స్నానం ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెరిపిటి గోపాలకృష్ణ. ఈవో పట్టెం గురు ప్రసాద్.ఆలయ పాలకమండలి సభ్యులు. ఆలయ సిబ్బంది. అర్చకులు పాల్గొని భక్తులు కూడా కోనేటిలో స్నానం చేశారు. అనంతరం శ్రీవారు తిరువీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చిన తర్వాత హోమం అనంతరం శ్రీవారు ఆలయ ప్రవేశం గావించారు. శ్రీవారి ఆలయ ప్రవేశం తో ప్రధాన ద్వారాలని మూసివేశారు. దీంతో



బుధవారం అన్ని రకాల దర్శనాలను రద్దు చేశారు. తిరిగి గురువారం ఉదయం శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. ఈ ఉత్సవానికి ఉభయ దారులుగా వ్యవహరించిన తాయి సుదర్శన్. తాయి ప్రభాకర్ గుప్తా కదిరి సీఐ తమ్మిశెట్టి మధు. ఆలయ పిఆర్ఓ రమేష్ ఆలయ సిబ్బంది కదిరి పుర ప్రముఖులు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు. కుంకుమ గాజులు ప్రత్యేకం నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో కదిరి కుంకుమ . గాజులకు. ప్రత్యేకత ఉంది. తీర్థవాది రోజున తిరువీధుల్లో అమ్మే కుంకుమ. గాజులను. కదిరి ప్రాంతంలోని ఆడపడుచులు కొనుగోలు చేస్తారు. కుంకుమను కొని సంవత్సరం వరకు వాడుకుంటారు. ఇళ్లకు వచ్చిన ఆడపడుచులకు గాజులు కుంకుమతో పాటు కదిరి మల్లెలు ఇవ్వడం ఇక్కడ ఆనవాయితీ నేడు పుష్ప యాగోత్సవం కదిరి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం పుష్పయాగోత్సవం నిర్వహించ నున్నారు.

ఈ ఉత్సవంతో 15 రోజులు పాటు సాగిన బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. నిత్య కళ్యాణుడైన శ్రీవారికి అన్ని రకాల పుష్పాలు. సుగంధ ద్రవ్యాలతో యాగోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ జెరిపిటి గోపాలకృష్ణ. ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి గురు ప్రసాద్.ఆలయ అర్చకులు ఏవీ నరసింహాచార్యులు. ఉప ప్రధానార్చకులు పార్థసారధి ఆచార్యులు. తెలిపారు.

## రాష్ట్ర ఎన్నికల్లో గాలి ప్రభావం ఉండదు

### మాజీ ముఖ్యమంత్రి జగదీష్ షెట్టర్ వెల్లడి



బళ్ళారి మార్చి 15, మనం ప్రతినిధి రాబోయే విధానసభ ఎన్నికల్లో, మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి స్థాపించిన పార్టీ వల్ల, బిజెపిపై ఎలాంటి ప్రభావం ఉండదని, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగదీష్ షట్టర్ పేర్కొన్నారు. బుధవారం నగరంలో బిజెపి చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో పాల్గొని విలేకరులతో మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలకు ప్రజల నుండి ఆదరణ ఉండదని, ఇప్పటికే పలు ఎన్నికల్లో స్పష్టమైందన్నారు. గతంలో ప్రాంతీయ పార్టీలు స్థాపించిననాయకుల భవిష్యత్తు ఏమైందని ప్రశ్నించారు. అలాగే గాలి జనార్ధన్ రెడ్డి పార్టీ వల్ల భారతీయ జనతా పార్టీపై ఎలాంటి ప్రభావం చూపించదని, ప్రజల ఆదరణ బిజెపికి మెండుగా ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో కులాలను లాగడం సమంజసం కాదని, వీరశైవ లింగాయతులు బిజెపిపై మక్కువ ఉన్నట్టు, ఆ పార్టీకే సపోర్ట్ చేస్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే దంపతులు



గార్లదిన్నె మనం న్యూస్, విజయవాడలో బుధవారం అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే దంపతులు . ఈ సందర్భంగా సింగనమల నియోజకవర్గం సమస్యలు సీఎం జగన్మోహన్ రెడ్డితో చర్చించిన ఎమ్మెల్యే జనులగడ్డ పద్మావతి ఆలూరు సాంబశివరెడ్డి.

## నీటి నాణ్యత పరీక్షల అవగాహన



తొట్టంబేడు, మార్చి 15, మనం న్యూస్: మండలంలోని పూడి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రగతి సంస్థ వారిచే అమలు చేయబడుచున్న జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో బాగంగా విద్యార్థులకు నీటి నాణ్యత మరియు పరిశుభ్రత గురించి ప్రగతి జల్ జీవన్ మిషన్ టీం లీడర్ ప్రభాకర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రమైన నీటిని త్రాగడం వలన వారు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.పంచాయతీ కార్యదర్శి జనార్ధన్ రెడ్డి,ఇంజినీరింగ్ అసిస్టెంట్ చరణ్ ఆద్వర్యంలో నీటి నాణ్యత పరీక్షను విద్యార్థుల సమక్షంలో నిర్వహించి అవగాహన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు రవికుమార్, ఉపాద్యాయులు శ్రీనివాసరావు, రమణమూర్తి,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ బాలుర హాస్టల్లో జూనియర్ సీనియర్ విద్యార్థులకు మధ్య ఘర్షణ





చంద్రగిరి, మార్చి 15, మనం న్యూస్ : చంద్రగిరి బిసి బాలుర హాస్టల్లో జూనియర్ సీనియర్ విద్యార్థులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయిచంద్రగిరి ద్వారకా నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సంక్షేమ వసతి గృహంలో మంగళవారం రాత్రి ప్రైవేటు వ్యక్తులు జొరబడి ఇంటర్మీడియట్ సీనియర్ విద్యార్థులపై క్రికెట్ స్టిక్స్ రాడ్లతో దాడి చేశారు. ఈ దాడిలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి తల పగిలి రక్తదాయమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం రాత్రి వసతి గృహంలోని ప్రథమ ద్వితీయ సంవత్సరపు ఇంటర్మీడియట్ విద్యార్థులు భోజన సమయంలో గొడవలు పడ్డారు. దీంతో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమకు తెలిసిన స్థానికులు కొంతమందికి సమాచారం ఇవ్వటంతో మూడు ద్విచక్ర వాహనంలో నలుగురు స్థానికులు వసతి గృహంలోకి ప్రవేశించి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులపై విచక్షణా రహితంగా దాడి చేశారు. వీరి దాడిలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థికి తల పగిలి రక్తదాయమైంది. అడ్డుకోబోయిన పొరుగు సేవల సిబ్బంది గరిపై కూడా దాడి చేసి చరవాణిని లాక్కొని తాను రికార్డు చేస్తున్న వీడియోని తొలగించి తదుపరి తనకి ఆ దుండగులు చరవాణిని ని అప్పగించారు. చంద్రగిరి జూనియర్ కళాశాల బాలురు వసతి గృహ సంక్షేమాధికారి గా పని చేస్తున్న మల్లికార్జున దామలచెరువు వసతి గృహానికి ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న చంద్రగిరి వసతి గృహ సంక్షేమ అధికారి మల్లికార్జున చంద్రగిరి వసతి గృహానికి వస్తుండగా విషయము తెలిసి వసతి గృహానికి చేరుకుని గాయాలైన విద్యార్థినిని చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించి చంద్రగిరి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వసతి గృహం వద్ద ఉన్న బయట వ్యక్తులకు సంబంధించిన మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం తనకు సెలవు (ఆఫ్) గా ఉన్నప్పటికీ వసతి గృహ సంక్షేమ అధికారుల ప్రధాన కార్యాలయం తిరుపతి లో సంఘటనకు సంబంధించి విషయాలు తెలియజేసిఆదేశానుసారం చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభంలోనే ఆ వసతి గృహంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడంతో వసతి గృహంలోని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు.విద్యార్థులకు రక్షణ కల్పించి మల్లి పునరావృతం కాకుండా చూడాలని వ సతి గృహ సంక్షేమాధికారి పోలీసుల ఫిర్యాదులు పేర్కొన్నారు.

## కళ్యాణ వెంకన్నకు పరదాలు వితరణ




చంద్రగిరి, మార్చి 15, మనం న్యూస్ : చంద్రగిరి మండలంలోని శ్రీనివాస మంగాపురంలో కొలువుదీరి ఉన్న శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి చంద్రగిరి మండల పరిధిలోని రెడ్డివారి పల్లి సర్పంచ్ రేవతి ప్రకాష్ రెడ్డి దంపతులు పరదాలను విరాళంగా అందించారు. వీటి విలువ 34000 రూపాయలు వుంటుందని దాతలు తెలిపారు. స్వామి వారికి ఉడతా భక్తిగా తమ వంతు ఈ మేరకు అందించమన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీవో శాంతి, ఏఈఓ కిరణ్ కుమార్ రెడ్డి,సూపరిండెంట్ వెంకటస్వామి,ఆర్జితం ఇన్స్పెక్టర్ అనంబట్టు ధన శేఖర్, ఢిల్లీ రెడ్డి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చెంచు రామానాయుడు మృతి పార్టీకి తీరని లోటు



తొట్టంబేడు, మార్చి 15, మనం న్యూస్: మండలంలోని పెన్నలపాడు పంచాయతీ కొన్నలి గ్రామానికి చెందిన తెడ్లపల్లి.చెంచు రామానాయుడు గత కొద్ది రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చెన్నైలోని అపోలో ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మరణించారు.స్వగ్రామమైన కొన్నలి గ్రామంలో ఆయన భౌతిక కాయానికి మండల పార్టీ అధ్యక్షులు గాలి.మురళి నాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి చరవాణి ద్వారా వారి కుమారుడు జానకిరామ్, తమ్ముడు రామచంద్ర నాయుడు ను పలకరించి,మీ కుటుంబానికి తామంతా అండగా ఉంటామని ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ,రాష్ట్ర కార్యదర్శి గాలి.చలపతి నాయుడు,పాల సొసైటీ మాజీ చైర్మన్ రావిళ్ళ.మునిరాజానాయుడు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ నాయుడు,వెంగళరావు,భార్గవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సుగుణమ్మ



కల్లూరు, మార్చి 15, మనం న్యూస్: జాతీయ ఉపాధి హామీ పథకం పనులు మరింత వేగవంతం చేయాలని ఎంపీడీఓ సుగుణమ్మ తెలిపారు. పులిచెర్ల మండలం దేవలంపేట పంచాయతీలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను బుధవారం ఎంపీడీఓ సుగుణమ్మ తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి పథకంలో ఫారంపాండ్, సప్లై ఛానెల్, కుంటలు, చెరువుల అభివృద్ధి తదితర పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. కూలీలకు పని కల్పిస్తూ వ్యవసాయ రంగం అభివృద్ధికి తోడ్పాటు అందించడమే పథకం ముఖ్య ఉద్దేసమన్నారు. కూలీలకంపనీ దినాలు కల్పించి కూలీల సంఖ్య పెంచాలన్నారు. పనుల్లో అలసత్వం వద్దని, పనులను పారదర్శకంగా చేపట్టేందుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. జేఈ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## యువ గళం పాదయాత్రను విజయవంతం చేద్దాం

### మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



ఓబుల దేవర చెరువు మార్చి 15మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పై మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు. కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పాదయాత్రలో పాటించాల్సిన నియమాలు. నిబంధనలు. పార్టీ కార్యకర్తలకు నాయకులకు.ఆయనసూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకి కదిరి నియోజకవర్గం నుంచి పుట్టపర్తి నియోజకవర్గంలోకి పులగం పల్లి వద్ద భారీగా స్వాగతం పలికి అక్కడి నుంచి పాదయాత్రగా వచ్చి వణుకు వారి పల్లి వద్ద రాత్రి బస ఉంటుందని.22.23.24 వ తేది వరకు పాదయాత్ర విరామం ఉంటుందని. అనంతరం 25 వ తేది వణుకు వారి పల్లి నుంచి పాదయాత్ర మొదలుపెట్టి ఓబుల దేవర చెరువు వరకు పాదయాత్ర సాగి అక్కడ భోజన విరామం ఉంటుందని. అక్కడ నుంచి పాదయాత్ర వేమారెడ్డి పల్లి వరకు వచ్చి అక్కడ బహిరంగ సభ ఉంటుందని బహిరంగ సభ ముగిసిన తర్వాత సున్నంపల్లి క్రాస్ వరకు పాదయాత్ర సాగి సున్నంపల్లి క్రాస్ వద్ద బస 26వ తేదీ ఉదయం సున్నంపల్లి క్రాస్ వద్ద పాదయాత్ర మొదలై గౌనిపల్లి. పగడాల వారి పల్లి.గౌని వారి పల్లి. బోయపల్లి వరకు పాదయాత్ర సాగి మధ్యాహ్నం భోజన విరామం . అనంతరం విద్యార్థి. యువత. ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని ఇక్కడితో పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓబుల దేవర చెరువు మండలం పాదయాత్ర ముగించి పెనుగొండ నియోజకవర్గం లోకి నారా లోకేష్ అడుగు పెడతారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు.నియోజవర్గంలోకి నారా లోకేష్ అడుగుపెట్టినప్పుడు నుంచి పూర్తి అయ్యేంతవరకు ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త నాయకులు ప్రతి ఒక్కరు పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర. మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి.

హిందూపురం పార్లమెంటరీ రైతు మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహ్మద్. సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బడిశం రామాంజనేయులు. నియోజవర్గ కార్యదర్శి గంగాద్రి. నియోజవర్గ మైనార్టీ నాయకుడు నిజాం వలి. తెలుగు యువత మండల అధ్యక్షుడు కొండే ఈశ్వరయ్య. బోయపల్లి శివారెడ్డి. సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పిట్టా ప్రభాకర్ రెడ్డి. సహకార సంఘం మాజీ డైరెక్టర్ ఆరిఫ్ ఖాన్. దారా నాగేంద్ర. బ్రహ్మానందరెడ్డి. బోనాల ఉపసర్పంచ్ ఉత్తప్ప. డ్రిప్ నాగరాజు.మండల మైనార్టీ అధ్యక్షుడు షాను. మీసేవ సుధాకర్. వెంకట రంగారెడ్డి. అంజన్ రెడ్డి. రంగారెడ్డి. సౌదీ నాగరాజు. వాసు. ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు సునీల్ .మస్తానమ్మ. అఖిల. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వాల్మీకులను నాలుగేళ్లుగా

# సీఎం జగన్ మోసం చేస్తున్నారు

ధర్మవరం. మార్చి 15 మనం న్యూస్ గత నాలుగేళ్లుగా బోయలకు సీఎం జగన్ పదవుల ఆశ చూపి మోసం చేస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆరోపించారు.బుధవారం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అయన వాల్మీకి సాధికార ఫెడరేషన్ కమిటీని అయన ప్రకటించారు. ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ధర్మవరానికి చెందిన చిల్లా బొట్టు కిష్టప్ప, ఉపాధ్యక్షులుగా నాగలూరు లింగప్ప, ధర్మవరం గోపాల్, రాఘవంపల్లికి చెందిన మందల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా ముదిగుబ్బ మండలం బూదనంపల్లికి చెందిన కనం చంద్రను నియమించారు.అదేవిదంగా అధికార ప్రతినిధులుగా చిన్న అచ్చంగారి రాజు, మలకాపురం కిష్టప్ప,మందల రామమోహన్, కొండన్నగారి శివయ్య, కార్యనిర్వాహక కార్యదర్శులుగా శివయ్య, సాకే రాజా, మందల శేఖర్, వెంగముని, మందల సూర్యనారాయణ, కార్యదర్శులుగా పూలకుంట్ల మహేష్, చింతమేకల శ్రీనివాసులు, మందల ధనుంజయ, సద్దల లక్ష్మీనారాయణ, దొరిగల్లు రాములను నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు పరిటాల శ్రీరామ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ మీకు ఇచ్చినవి పదవులు కాదని.. మీ సామాజిక వర్గంలో సమస్యల పోరాటానికి ఇచ్చిన బాధ్యతయని అన్నారు. 2016లో ఆంధ్రప్రదేశ్లో వాల్మీకి బోయల స్థితిగతులపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ప్రొఫెసర్ సత్యపాల్ ఆధ్వర్యంలో అప్పటి సీఎం చంద్రబాబు కమిటీ వేశారన్నారు. ఈ కమిటీ నివేదిక ప్రకారం 2017 డిసెంబరులోనే బోయలను ఎస్టీలో చేర్చాలని కేంద్రానికి లేఖ రాసిన విషయాన్ని అయన గుర్తు చేశారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మరోసారి కమిటీ వేసి కాలయాపన చేస్తున్నారని శ్రీరామ్ మండిపడ్డారు.



టీడీపీ అధికారంలోకి రాగానే సత్యపాల్ కమిటీ నివేదిక ప్రకారం వాల్మీకి బోయలకు న్యాయం చేస్తామన్నారు. బోయ, వాల్మీకులను సామా జికంగా, ఆర్థికంగా ప్రోత్సహించడం కోసం తెలుగుదేశ ం ప్రభుత్వ హయాంలో కృషి చేసిన విషయాన్ని అయ న గుర్తు చేశారు. ఇప్పుడు ఒకరిద్దరికి పదవులు ఇచ్చి.. బోయల్ని ఉద్ధరించినట్లు ప్రచారం చేసుకుంటున్న వై సి పి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ విష యాలన్నీ బోయలకు అర్థమయ్యేలా వివరిస్తూ. సమస్య లపై పోరాటం చేయాలని శ్రీరామ్ సూచించారు.

## లక్ష్యం దిశగా.. పరుగులు

- క్రికెట్‌లో ఆల్‌రౌండర్‌గా చాట్ల మమత
- తెలంగాణకు 3 సార్లు కెప్టెన్సీ, 2సార్లు ఛాంపియన్ షిప్
- ఆశయం కోసం.. ఆర్థిక ఇబ్బందులతో ఎదురీత




కల్లూరు, మార్చి 15 (మనం న్యూస్): లక్ష్యం వైపు గురిపెట్టి... అస్త్రాన్ని సంధించు.. విజయం మీ సొంతమవుతుందనే ప్రముఖుల మాటలను ఆదర్శంగా తీసుకొని, తన లక్ష్యం దిశగా పరుగులు పెడుతున్న యువతి. చిన్నతనం నుంచే తన అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం సాధన చేస్తూనే ఉంది. క్రికెట్ పై తనకున్న మక్కువతో ఆల్ రౌండర్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆల్ ఇండియా టి20 క్రికెట్ అసోసియేషన్ తరపున అంతర్జాతీయ స్థాయిలో నేపాల్ లో జరుగుతున్న 20-20 రెండు మ్యాచ్ లు, వన్డే మ్యాచ్ ఒకటి ఆడే ఇండియా జట్టు లో స్థానం దక్కించుకుంది. ఓ సామాన్య కుటుంబానికి చెందిన చాట్ల మమత అంతర్జాతీయ స్థాయిలో చోటు దక్కించుకోవడంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో కొర్లగూడెం గ్రామానికి చెందిన చాట్ల అప్పారావు ముగ్గురు కుమార్తెల్లో చివరి సంతానం చాట్ల మమత. తెలంగాణ ఏర్పడక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడే అండర్ 16 లో క్రికెట్ తన కెరీర్ ప్రారంభించింది. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఖమ్మంలో జరిగిన జాతీయ మ్యాచ్ లకు తెలంగాణ జట్టుకు మూడుసార్లు కెప్టెన్సీ చేసి, తన సారథ్యంలో రెండుసార్లు ఛాంపియన్ షిప్ దక్కించుకుంది. ఆల్ ఇండియా టీ20 క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2 సార్లు మధ్యప్రదేశ్ లో, గుజరాత్ ,ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, వైజాగ్, ఖమ్మం, హైదరాబాద్ లో జరిగిన మ్యాచ్ లు ఆడటం జరిగింది. ఖమ్మంలో జరిగిన మ్యాచ్ లో మూడు ఓవర్లకు మూడు వికెట్లు, మూడు పరుగులు, ఒక మేడిన్ ఓవర్ వేసి బెస్ట్ బౌలర్ గా నిలిచింది. ఆల్ ఇండియా టి20 క్రికెట్ అసోసియేషన్ పుణ్యమాంట ఎంచుకున్న రంగంలో ముందుకెళుతున్నప్పటికీ వెనకనుంచి ఆర్థిక స్థితిగతులు అడ్డుపడుతూనే ఉన్నాయి. తండ్రి సామాన్య తాపీ మేస్త్రి గా కుటుంబ పోషణ నిర్వహించుకుంటూనే తన ఖర్చులను భరిస్తున్నారని తెలిపారు. ఇంటర్మీడియట్ తో మొదలైన తన కెరీర్ లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూనే ఖమ్మంలోని వసతి గృహంలో ఉంటూ డిగ్రీ, బ్యాచ్యురల్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసి హార్వెస్ట్ పాఠశాలలో పి ఈ టి గా, క్రికెట్ కోచ్ గా విధులు నిర్వహించుకుంటూ సర్దార్ పటేల్ స్టేడియంలో క్రికెట్ నెట్ ప్రాక్టీస్ చేస్తుంది. ఎప్పటికైనా అంతర్జాతీయ క్రికెట్ మహిళ టీంలో స్థానం సంపాదించాలని లక్ష్యంతో అలుపెరుగని సాధన చేస్తుంది. తనకు వెన్నంటే ఉంటూ ఆశయానికి ఆసరాగా ఉపయోగపడిన ఆల్ ఇండియా టి20 అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కు కోచ్ మహమ్మద్ మతిన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు. తన లక్ష్యాన్ని చేరుకునేందుకు సహకరించాలని ఆమె కోరుకున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా లక్ష్యం వైపు అడుగులు వేస్తున్న చాట్ల మమతకు చేయూతని అందించే దాతలు ముందుకు రావాలని కోరుకుందాం

## బంగారుపాళ్యం ప్రకృతి రైతుకు అరుదైన గౌరవం



బంగారుపాళ్యం, మార్చి 15, మనం న్యూస్ : బంగారుపాళ్యం మండల పరిధిలోని దండువారిపల్లి గ్రామానికి చెందిన ప్రకృతి రైతు జగదీశ్ రెడ్డి కి అరుదైన గౌరవం లభించింది. మహారాష్ట్రలోని అమరావతి పట్టణంలో సాంట్ గాడ్జ్ బాబా యూనివర్సిటీ బంగారుపాల్యం మండలానికి ప్రకృతి రైతు జగదీశ్ రెడ్డి ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జగదీశ్ రెడ్డి తన అమూల్యమైన సలహాలను అందించారు. అమరావతి పట్టణం ప్రకృతి వ్యవసాయ సృష్టికర్త అయిన సుభాష్ పాలేకర్ సొంత పట్టణం కావడం గమనార్హం. బంగారుపాళ్యం మండలానికి చెందిన వ్యక్తికి అరుదైన గౌరవం లభించడాన్ని మండల ప్రజలు హర్షించారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్, మార్చి 15 (మనం ప్రతినిధి): త్రాగు నీటి ఎద్దడి రానీయకుండా అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో త్రాగునీటి సరఫరా పై మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అదరపు కలెక్టర్ అభిలాష అభినవ్ మున్సిపల్ విద్యుత్తు మిషన్ భగీరథ అధికారుల తో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా త్రాగునీరు అందించేందుకు ముందస్తు ప్రణాళిక లు రూపొందించుకోవాలన్నారు.మున్సిపాలిటీలో పెరిగిన మంచినీటి కనెక్షన్లు, వేసవి ఉష్ణోగ్రత వంటివి దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు వృధా కాకుండా పర్యవేక్షించాలని అదేవిధంగా చౌర్యం కాకుండా ఎన్ఫోర్స్మెంట్ చేపట్టాలన్నారు.ప్రతి 15 రోజులకు ఒకసారి బావులు, బోర్లు నుండి సరఫరా చేసే నీటిని పరీక్షించాలన్నారు. మున్సిపల్ అధికారులు వార్డులు వారీగా పర్యటించి సమస్యలు ఇబ్బందులు గుర్తించాలన్నారు వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ గ్రీడ్ ఇంజనీర్ సురేందర్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారి రంజిత్ కుమార్ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి విద్యుత్ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలే

మహబూబాబాద్, మార్చి 15(మనం ప్రతినిధి):ఇకపై ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.బుధవారం ఐడిఓసి లోనే కలెక్టర్ ఛాంబర్ లో ప్రభుత్వ భూముల పరిరక్షణ పై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ జిల్లా అటవీ శాఖ అధికారి రవి కిరణ్ అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ లతో కలిసి సంబంధిత పోలీసు రెవెన్యూ మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే సహించబోమని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు భూముల ఆక్రమించిన వారు ఎవరైనా సరే ఉపేక్షించరాదని వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కేసులు కూడా బుక్ చేస్తామన్నారు.జిల్లాలోని గాయత్రి గుట్ట సిగ్నల్ కాలనీ హస్తినాపురం వికలాంగుల కాలనీ నంది నగర్ తదితర ప్రాంతాలలో పోలీసు మున్సిపల్ రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సమన్వయంతో బృందాలు ఏర్పడి దాడులను నిర్వహించాలన్నారు. పది రోజులలో భూములను స్వాధీనం చేసుకొని ఆయా ప్రాంతాల వారీగా సర్వే నెంబర్లతో నివేదికలు ఇవ్వాలని అధికారుల ఆదేశించారు.గతంలో ఆక్ర మించిన వారి వివరాలు కూడా ఇవ్వాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఫోటోలు తీయాలని తగిన ఆధారాలు సేకరించి కేసులు పెట్టాలన్నారు. ప్రభుత్వ భూములు పరిరక్షణ కొరకు స్టేంచ్ కొట్టించాలని, స్థలం చుట్టూ బార్డర్ గా మొక్కలను నాటింప చేయాలని అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్డిఓ కొమరయ్య మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తాసిల్దార్ నాగ భవాని మహబూబాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కుక్కల దాడిలో జింక మృతి



రామసముద్రం, మార్చి 15, మనం న్యూస్: కుక్కల దాడిలో జింక మృతి. మండలంలోని చెంబకూరు పంచాయతీ కేంద్రం లోని మాలపాల్యం సమీపంలో ఉన్న పశువుల వైద్యశాల సమీపంలో హామీప ఆవులపల్లె అడవిలో నుండి మంగళవారం రాత్రి గ్రామంలోనికి ప్రవేశించగా, విదికుక్కల దాడిలో తీవ్రంగా గాయ పెడుతుండగా స్థానికులు గమనించి, కుక్కలదాడి నుండి జింకను కాపాడి బుధవారం ఉదయం సంభవించిన అటవీ శాఖ అధికారులు కు సమాచారం అందజేశారు.అటవీశాఖ అధికారులు, వైద్యులు జింకకు వైద్యం అందిస్తున్న సమయంలో మృతి చెందింది.ఇదే తీరులో మూడు రోజుల ముందు కాప్పల్లె పంచాయతీ బైరాజుపల్లె సమీపంలోని అడ్డకొండ అడవి నుండి బైరాజుపల్లి వ్యవసాయ పొలాల్లో కుక్కల దాడిలో జింక పిల్ల గాయం కారణంగా, వైద్యం అందిస్తున్న సమయంలోనే మృతి చెందింది.అటవీశాఖ ఆధ్వర్యంలో జింకకు పంచనామా నిర్వహించి అక్కడే దహణం చేయడం జరిగింది. రెండు రోజుల్లో కుక్కల దాడిలో రెండు జింకలు మృతి చెందడం,అది వైద్యం అందిన తర్వాత మృతి చెందడం వల్ల ప్రజలు ఏం జరిగింది.వైద్యంలో ఏమైనా లోపమా మందులు ఎక్కువ డోస్ ఇవ్వడంతో మృతి చెందిందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## మామండూరు హరిజనవాడలో కాన్షీరాం జయంతి వేడుకలు




చంద్రగిరి, మార్చి 15, మనం న్యూస్ : మండల పరిధిలోని మామండూరు హరిజనవాడలో కాన్షీరాం జయంతి వేడుకలు దళిత నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతమాకుల పుణ్యమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుగారిన వర్గాలు మాలుక సదుపాయాలు ఏర్పాట్ల కోసం దశాబ్దాల కాలం పోరాటం చేస్తున్నామని అన్నారు. దళితుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మారుమూల గ్రామాల హరిజనవాడలో త్రాగునీరు, రోడ్లు, గృహ నిర్మాణం, స్మశానవాటికలకు దారులు, పరిష్కార మార్గంలో అధికారులు, ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల పై పరిష్కార మార్గం లో శూన్యమని అన్నారు.చంద్రగిరి నియోజకవర్గంలోని దళితుల గ్రామాలలో సమస్యలు శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆత్మీయ సభలో నియోజకవర్గాన్ని అభివృద్ధి కోసం 430 కోట్ల రూపాయలు వెచ్చించానన్నారు. అభివృద్ధి అంటే చంద్రగిరి గురించి భారతదేశం మొత్తం చర్చించుకోవాలన్నారు. దళిత గ్రామాలు నెన్నూరు, బీరమాకుల కండ్రిగ, మామండూరు గ్రామాలలో సమస్యలు చెవిరెడ్డికి తెలియదా... అని అన్నారు.అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బాదురు ఎల్లయ్య మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలకు ఆకర్షితలై పెద్ద ఎత్తున మద్దతు తెలిపామని, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల గడుస్తున్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, నవరత్నాలు పథకాలు వాడుకుంటున్నారు తప్ప దళితుల కోసం వాడిన దాఖలు లేవని ఎద్దేవ చేశారు. ఎస్సీ ఎస్టీ అభివృద్ధి కోసం ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రత్యేక బడ్జెట్లో సబ్ ప్లాన్ కేటాయించిందని అన్నారు. దివంగత రాజశేఖర్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్టీ, ఎస్సి లకు నిధులు కేటాయించారని అన్నారు. మా సమస్యల పరిష్కారానికై పోరాటానికి సిద్ధమని అన్నారు. ఈ కార్య క్రమంలో బీఎస్పీ నాయకుడు ప్రభాకర్, పూరిముట్ల బాబు, మాజీ సర్పంచ్ నాగరాజు,కొడిదల కృష్ణ య్య,మహిళలు చెంగమ్మ ,డ్వాక్రా మహిళలు,దళిత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోట్ పల్లి ప్రాజెక్టు కింద పూర్తిస్థాయిలో

# 9200 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించాలి

వికారాబాద్, మార్చి 15, మనం ప్రతినిధి : వికారాబాద్ జిల్లా వికారాబాద్ జిల్లా కోట్ పల్లి ప్రాజెక్టు ద్వారా 9200 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే విధంగా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. బుధవారం వికారాబాద్ జిల్లా నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కోట్ పల్లి ప్రాజెక్టును సందర్శించారు. కోట్ పల్లి ప్రాజెక్ట్ కుడి, ఎడమల కాల్వల ద్వారా సమృద్ధిగా ఆయకట్టుకు నిరంధించేందుకు గాను కాల్వల మరమ్మత్తు పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. దారూర్ మండలంలోని నాలుగు గ్రామపంచాయతీల పరిధిలో 1100 ఎకరాలకు, పెద్దముల్ మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు గాను 8100 ఎకరాలకు గాను పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీరు అందించకుండా ప్రస్తుతం 50 శాతం మాత్రమే వ్యవసాయానికి నీరు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలుపుతూ... పూర్తిస్థాయిలో వ్యవసాయనికి నీరు అందించేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్, మే రెండు నెలలు జాతీయ ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్యను పెంచుతూ పనులను వేగవంతం చేసి రెండు నెలల్లో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయకట్టు కింద సాగు చేస్తున్న రైతులకు నీరందించే దిశగా జిల్లా యంత్రాంగం పూర్తి సహకారాన్ని అందిస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. నిర్దేశించిన సమయంలోపు పనులు పూర్తికానట్లయితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, రైతు సమితి, గ్రామ పెద్దలతో గ్రామసభలు నిర్వహించి ప్రాధాన్యత క్రమంలో పనులను గుర్తించి అంచనాలను రూపొందించి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ మాసం నుండి యంత్రాలను ఉపయోగించకుండా ఉపాధి హామీ కూలీలతో పనులు మొదలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రోడ్ల ఏర్పాటుకు అవసరాల మేరకు గ్రామపంచాయతీల ట్రాక్టర్లను వినియోగించుకోవాలని సూచించారు. ఆయకట్టు పంటలు సాగు చేసుకుంటున్నా ఆయకట్టు రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం సరిగ్గా లేదని కలెక్టర్ ను అభ్యర్థించగా దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను పరిశీలించి పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. కలెక్టర్ పర్యటనలో వికారాబాద్ జిల్లా నీటి పారుదలశాఖ ఇఇ సుందర్ నాయక్, దారూర్, పెద్దెముల ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు, నీటిపారుదల శాఖ డిఇ, ఏఇ లు పాల్గొన్నారు.





## స్వల్పకాలిక కోర్సులకు ఉచితంగా శిక్షణ కార్యక్రమం

శాంతిపురం, మార్చి 15, మనం న్యూస్: యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి, స్వల్పకాలిక కోర్సులు (3 నెలలు) ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు ప్రభుత్వ ఐ.టి.ఐ శాంతిపురం ప్రిన్సిపాల్ జి.నగేష్ తెలిపారు.ఈ స్వల్పకాలిక కోర్సులకు 18 నుంచి 45 సం. మధ్య వయసు కలిగిన యువతి యువకులు అర్హులు అని ఐదు రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని అవి 1 పిట్టర్ ఫ్యాబ్రికేషన్ కోర్సు యొక్క శిక్షణ కాలం 60 రోజులు,2 ఎలక్ట్రీషియన్ డొమెస్టిక్ సొల్యూషన్ యొక్క శిక్షణ కాలం 45 రోజులు,3 అసిస్టెంట్ సర్వేయర్ యొక్క శిక్షణ కాలం 45 రోజులు, 4 అసిస్టెంట్ వెల్డర్ యొక్క శిక్షణ కాలం 45 రోజులు,5 ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్ యొక్క శిక్షణ కాలం 60 రోజులు గా ఉంటుందని,ఈ కోర్సులపై ఆసక్తి కలిగిన యువతి యువకులు వెంటనే మీ యొక్క ఎస్ఎస్సి సర్టిఫికేట్ , క్యాస్ట్ సర్టిఫికేట్, ఫోటో, ఆధార్ కార్డుతో పాటు మీ యొక్క బయోడేటాను ప్రభుత్వ ఐ.టి.ఐ శాంతిపురం నందు సమర్పించవలసిందిగా కోరురారు. ఇతర విషయాలకు ఈ నెంబర్లను సంప్రదించగలరు అని 8074564049, 9704624408, 9985504567 పత్రికాముఖంగా తెలియజేశారు.

## కళ్యాణ్ ఫౌండేషన్ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు ఇన్నోవేటివ్ లీడర్ అవార్డు





శాంతిపురం, మార్చి 15, మనం న్యూస్: మండల పరిధిలోని గుండిశెట్టిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సమాజ సేవా సంస్థ కళ్యాణ్ ఫౌండేషన్ అధినేత పవన్ కళ్యాణ్ కు గ్లోబల్ ట్రియంఫ్ ఫౌండేషన్ సంస్థ ఇన్నోవేటివ్ లీడర్ అవార్డును ప్రకటించింది.ఆ సంస్థ నిర్వాహకురాలు మోనికా జైన్ ఈ విషయాన్ని ఓ ప్రకటనలో తెలిపారని కళ్యాణ్ ఫౌండేషన్ అధినేత పవన్ కళ్యాణ్ పాత్రికేయులకు బుధవారం తెలిపారు.అంతేకాకుండా తమ సంస్థవ్యవస్థాపక ఉపాధ్యక్షుడు డా.సి.ఉమాపతికి సామాజిక సేవలో అత్యుత్తమ లీడర్ అవార్డు కు ఎంపికైనట్లు గ్లోబల్ ట్రియంఫ్ ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు తెలిపారన్నారు. ఈ అవార్డు ను కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూర్ లో ఏప్రిల్ 8వ తేదీన ప్రదానం చేస్తామని మోనిక జైన్ తెలిపారని అన్నారు.ఈ అవార్డులు వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు చేసిన వారికి అందిస్తున్నట్లు చెప్పారు.తాము కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు, ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని సంస్థ అధ్యక్షుడు డా.ఎం.పవన్ కళ్యాణ్ మీడియా కుతెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్ష,ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి కృషి చేసిన కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ అవార్డు రావడంతో సామాజిక సేవలో తమ బాధ్యత మరింతపెరిగిందని అధ్యక్ష, ఉపాధ్యక్షుడు తెలిపారు.

## ఇంటర్ పరీక్షల కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

సూర్యాపేట మార్చి 15 మనం ప్రతినిధిః ఇంటర్ పరీక్ష కేంద్రాలను బుధవారం కలెక్టర్ ఎస్ వెంకట్‌రావు జిల్లా కేంద్రంలోని 60 అడుగుల రోడ్డులో గల కళాశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇంటర్ పరీక్షలను విద్యార్థులు ప్రశాంతమైన వాతరవరణంలో రాయాలని, ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లను విద్యాశాఖ అధికారులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పరీక్ష సమయంలో మాస్ కాపీంగ్‌కు పాల్పడకుండా కేంద్రాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యానికి గురైన సెంటర్ నిర్వహణ సరిగాలేకపోయిన అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని డీఈఐఓ అడిగితెలుసుకున్నారు. అదేవిధంగా సాక్షిశ్రీ జూనియర్ కళాశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. కళాశాలల ఆవరణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన అత్యవసర మందులను పరిశీలించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం మొదటిరోజు విద్యార్థులు 8973 మంది విద్యార్థులకు గాను, 8262 మంది విద్యార్థులు హాజరైయ్యారని, మిగిలిన విద్యార్థులు 711 మంది గైహాజరైయ్యారని, డీఈఐఓ కృష్ణయ్య కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేంద్రకూమార్, చీఫ్ సూపరిండెంట్‌లు బ్రహ్మాచారి, శ్రీనివాస్, సోమయ్య, తదితరులు పాల్గోనారు.

## గోళి ప్రణీతాపింగల్ రెడ్డి ని సన్మానించిన కలెక్టర్ పమేల సత్పతి

బీబీనగర్, మార్చి 15 (మనం న్యూస్) : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఓ మహిళగా రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకుని ముందుకు వెళ్తున్న జిల్లా స్త్రీ, శిశు సంక్షేమస్థాయి సంఘం చైర్మన్, బీబీనగర్ జడ్పీటీసీ గోళి ప్రణీతాపింగల్ రెడ్డిని కలెక్టర్ పమేల సత్పతి అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ఆయా గ్రామాల మహిళా ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి' పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

కోనరావుపేట,మార్చి15( మనంన్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మనబడి' కింద మొదటి విడత చేపట్టిన పనులను ఈ నెలాఖరులోగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.కోనరావుపేట మండలం ధర్మారం, సుద్దాల గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులు ఆశించిన వేగంగా జరగకపోవడం పై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతం లోగా మొదటి విడతలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద బడుల్లో చేపట్టిన ఎలక్ట్రిసిటీ, తాగునీటి వసతి, ఇతర రిపేర్ల ను త్వరగా కంప్లీట్ చేయాలని చెప్పారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద చేసే పనుల్లో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు ప్రహరీ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ నెలాఖరులోగా మిషన్ భగీరథ కింద కనెక్షన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సంబంధిత ఇంజనీర్ల ను ఆదేశించారు. కనగర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇప్పటివరకు గ్రామంలో 724 మందికి పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిచంద్రయ్య , జిల్లా విద్యాధికారి రమేష్ , జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు, జిల్లా ఉప వైద్యాధికారి శ్రీరాములు ,ఎంపీడీవో రామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## కేటీఆర్‌కి మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి వినతి పత్రం

స్టేషన్ ఘన్పూర్, మార్చి 15, మనం న్యూస్ : గత నెల 27 నాడు హనుమకొండ జిల్లా వేలే రు మండలం సోడ శపల్లి గ్రామము నం దు నిర్వహించిన కెటి రామా రావుపా ల్గొన్న రైతు ధన్యవా ద సభలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివద్ధి పనుల మంజూరి నిమిత్తం కడియం శ్రీహరి కెటీఆర్ దష్టికి తీసుకురావడం జరిగింది.

# వైసీపీ నేతలూ...!
# అబద్ధాలు చెప్పడం మానుకోండి

**-దొంగ ఓట్లు వేయించినట్లు నిరూపించడానికి మేము సిద్ధం**

**-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని విమర్శిస్తే సహించం**

**-టీడీపీ నేతల ఘాటు హెచ్చరిక**



శ్రీకాళహస్తి, మార్చి 15, మనం న్యూస్: శ్రీకాళహస్తి వైసీపీ నేతలు అబద్దాలు చెప్పడం మానుకుని ఆత్మపరిశీలన చేసుకోవాలని... శాసనమండలి ఎన్నికల్లో వైసీపీ వారు దొంగ ఓట్లు వేయించినట్లు నిరూపించడానికి తాము సిద్ధమని... తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అనవసరంగా విమర్శిస్తే సహించమని... ఆ పార్టీ నేతలు ఘాటుగా హెచ్చరించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో బుధవారం తెలుగుదేశం పార్టీ నేతలు కాసరం రమేష్, చిన్నారెడ్డి, మిన్నల రవితో పాటు మరికొందరు మీడియాతో మాట్లాడారు. కాసరం రమేష్ మాట్లాడుతూ...,ఈ నెల 13న జరిగిన శాసనమండలి ఎన్నికల్లో శ్రీకాళహస్తిలో వైసీపీ నేతలు విచ్చలవిడిగా దొంగ ఓట్లు వేయించారన్నారు. అందుకు కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాలలో తప్ప మిగిలిన కేంద్రాల్లో సుమారు 90శాతం వరకు పోలింగ్ నమోదైందన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో దొంగ ఓట్లు వేసే వారిని అడ్డుకోవడంతోనే అక్కడ పోలింగ్ శాతం తగ్గిందన్నారు. ఎంతో మందికి విద్యా బుద్ధులు నేర్పి... ప్రస్తుతం ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా ఉన్న అంజూరు తారక శ్రీనివాసులు... విద్యా సంస్థలు నడిపే మిద్దెల హరి దొంగ ఓట్లపై అబద్దాలు చెప్పడం బాధ కలిగిస్తోందన్నారు. గౌరవ స్థానంలో ఉన్న వీరిద్దరూ అబద్దాలు చెబితే సమాజానికి ఏం సందేశం పంపుతారని వారు ప్రశ్నించారు. అబద్దాలు చెప్పేటపుడు ఈ నేతలు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని టీడీపీ నేతలు హితవు పలికారు. శాసనమండలి ఎన్నికల్లో దొంగ ఓట్ల పోలింగ్ పై తాము 1వ పట్టణ సీఐ అంజూయాదవ్, శ్రీకాళహస్తి గ్రామీణ ఎస్ ఐ వెంకటేష్ కు మౌఖికంగా తెలియచేసినా వారు పట్టించుకోలేదన్నారు. గౌరవ స్థానంలో ఉన్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఏ అధికారంతో పోలింగ్ బూతుల్లోకి వెళతారని వారు ప్రశ్నించారు. తమ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బయట నుంచి పోలింగ్ సరళి పరిశీలించారే తప్ప... ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదన్నారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రౌడీయిజం ఇంతవరకు ఏనాడైనా రౌడీయిజం చేయించినట్లు వైసీపీ నేతలు నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధమని ప్రకటించారు. తమ నేత, తమ పార్టీ క్రమశిక్షణకు మారు పేరన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి శ్రీకాళహస్తిలో రౌడీయిజం బాగా పెరిగిపోయిందన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలపై ఇప్పటికే పలు పర్యాయాలు భౌతిక దాడులు చేయడమే కాకుండా... తప్పుడు కేసులు బనాయించిన సంగతి వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. రౌడీయిజంతో దొంగ ఓట్లు వేయించడమే కాకుండా మళ్లీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ వారు దొంగ ఓట్లు వేయించారని ప్రమాణం చేయడానికి తాము వైసీపీ కార్యాలయమైనా... దక్షిణామూర్తి సన్నిధికైనా వచ్చి ప్రమాణం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేశారు. ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు చింతామణి పాండు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. వైసీపీ కొంతమంది నేతలు తమ స్థాయిని మరచి టీడీపీ నేతలపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి విమర్శలు మానుకోక పోతే వైసీపీ నేతలకు భవిష్యత్తులో ప్రజలే తగుబుద్ధి చెబుతారన్నారు. ఇక పోలీసులు కూడా దొంగ ఓట్లు వేసిన వారిపైనా... దొంగ ఓట్లు వేయడానికి ప్రోత్సహించిన వారిపైనా చర్యలు తీసుకోకుండా అడ్డుకోవడానికి యత్నించిన తెలుగుదేశం పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. అధికార పార్టీ వైసీపీ నేతల ప్రోద్బలంతోనే పోలీసులు ఇలా చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న వైసీపీ నేతలకు ప్రజలే తగు గుణపాఠం చెప్పాలని వారు కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంజాన్‌ను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలి

### మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో,మార్చి 15 (మనంన్యూస్)రంజాన్ ను శాంతియుతంగా వాతావరణంలో జరుపుకోవాలని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రంజాన్ సందర్భంగా ఏర్పాట్లపై పోలీసులు, ముస్లీం మత పెద్దలు, విశ్వ హిందు పరిషత్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈనెల 23వ తేదీ నుంచి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి గంగులకమలాకర్ అధికారులను ఆదేశించారు.ఈ సంద ర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సమయంలో మసీదుల వద్ద



పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ పనులు చేయాలని,తాగునీరు ఉండేలా చూడాలని, నల్లా నీరు సమయానుసారం సరఫరా చేయాలని, వీధిదీపాలు వెలిగేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారికి ఆదేశించారు. కరెంటు ఇబ్బందులు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు . నైట్ మార్కెట్లు, ఫ్రూట్, వెజిటేబుల్ మార్కెట్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హరీస్ స్టాల్స్ ఏర్పాటు చేసుకునేందుకు సహకారం అందజేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రంజాన్ పండుగను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలను కోరారు.ఈ సమావేశంలోకలెక్టర్ ఆర్వి కర్ణన్, సీపీ సుబ్బ రాయుడు, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్యామ్ ప్రసాద్ లాల్, మున్సిపల్ కమిషనర్ సేవ ఇస్లావత్, పోలీస్, రెవెన్యూ మున్సిపల్ అధికారులు, ఎంఐఎం పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

వరంగల్, మార్చి 15, మనం న్యూస్ : వరంగల్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పి ప్రావిణ్య బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను





అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా నూతన కలెక్టర్ గా నియమిం చబడిన ప్రావీణ్య కు పోలీస్ కమిషన్ అభినందనలు తెలియజేశారు. అనంతరం ఇరువురు అధికారులు పలు అంశాలపై ముచ్చటించారు.

## వార్డు అధికారి ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తః అధనపు కలెక్టర్



సూర్యాపేట టౌన్ మార్చి 15 మనం న్యూస్ః మున్సిపల్ వార్డుల అధికారులు ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా ఉండాలని అధనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యలయంలో జిల్లాలోని 5 మున్సిపాలిటీల 141 మంది వార్డు అధికారులకు ఒక్కరోజు శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... తెలంగాణ పురపాలక చట్టం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వార్డు అధికారి నియమనిబంధనల ప్రకారం పనులను చేయాలన్నారు. వేసవికాలం దృష్ట్యా తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో నాటి న మొక్కలను సంరక్షించాలని, కంటివెలుగు, ఆస్తి పన్నుల వసూళ్ల వంటి కార్యక్రమాలను ఆయా వార్డుల ప్రజా ప్రతినిధుల సహకారంతో చేపట్టాలన్నారు.

# జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికి పనిదినాలు కల్పించాలి

**హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించుకోవాలి**

**జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య**



హుజూర్‌నగర్,మార్చి15,మనంన్యూస్ః జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికి పనిదినాలు కల్పించాలని జిల్లా పంచాయితీ అధికారి ఎన్. యాదయ్య అన్నారు. ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధిహామీ పథకం, హరితహారం కార్యక్ర మాలపై పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెం ట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్ష సమావే శంలో జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య పాల్గొని మాట్లాడుతూ... మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయితీల్లో చేపడుతున్న ఉపాధిహామీ పనులు, ప్రభుత్వ సంక్షేమ పథ కాల అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికి పనిదినాలు కల్పించాలని, హరితహారంలో నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరు పోసి సంరక్షించుకోవాలని, త్రాగునీటి కొరత ప్రాంతాలను గుర్తించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. అనంతరం పంచాయితీ కార్యదర్శుల వార్షిక క్యాలెండర్, డైరిని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శాంతకుమారి, ఎంపీవో ఎస్‌కే. మౌలానా, పంచాయితీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఫరీద్, పంచాయితీ కార్యదర్శులు , టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈ పంచాయితీ ఆపరేటర్లు సాయిలక్ష్మి, బానోత్ ప్రసాద్, సాయిగోపి, సిబ్బంది పాల్గొన్నారు.

## నన్ను 16 నెలలు వెయిట్ చేయించావు
## విరాట్ కోహ్లీతో రాహుల్ ద్రవిడ్



న్యూఢిల్లీ: దాదాపు మూడున్నరేళ్ల తర్వాత టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టు సెంచరీ సాధించాడు. 2019 నుంచి గతేడాది ఆసియా కప్ వరకు (2022) ఏ ఫార్మాట్ లోనూ శతకం నమోదు చేయని విరాట్.. తొలుత టీ20లతో శతక జోరును ప్రారంభించి తాజాగా ఆసీస్‌పై టెస్టు సెంచరీని కొట్టేశాడు. ప్రస్తుతం అంతర్జాతీయంగా అన్ని ఫార్మాట్లలో కలిపి విరాట్ ఖాతాలో 75 శతకాలు ఉన్నా యి. బోర్డర్ – గావస్కర్ ట్రోఫీ చివరి టెస్టు మ్యాచ్లో 186 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడిన విరాట్ కోహ్లీతో భారత ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ ప్రత్యేకంగా మాట్లాడాడు. డ్రె స్సింగ్ రూమ్ నుంచి టెస్టు సెంచరీ చూసేం దుకు దాదాపు 16 నెలలపాటు వేచి ఉండేలా చేశావని విరాట్‌నుద్దేశించి ద్రవిడ్ అన్నాడు. వీరిద్దరి మధ్య సరదా సంభాషణ జరిగింది. ''నేను కోచ్‌గా (2021 నవంబర్) వచ్చినప్ప టి నుంచి నీ టెస్టు సెంచరీ కోసం ఎదురు చూస్తున్నా. అలా నన్ను 16 నెలల పాటు వేచి ఉండేలా చేశావు. అయితే, ఆసీస్‌పై నువ్వు ఆడిన ఈ ఇన్నింగ్స్ అద్భుతం'' అని ద్రవిడ్ వ్యాఖ్యానించాడు. వెంటనే విరాట్ కోహ్లీ కూడా తనదైన శైలిలో స్పందించాడు. సెంచరీ ని తానూ ఎంతో ఆస్వాదించానని, ఇంతకు ముందు కూడా ఇంతకంటే మంచి ఇన్నింగ్స్‌లే ఆడినట్లు చెప్పాడు.''రాహుల్ భాయ్ ధన్యవాదాలు. ఈ ఇన్నింగ్స్‌కు సంబంధించినంత వరకు ఆందోళనేం లేదు. ఎందుకంటే దీనికంటే ముందు వరకు కూడా చాలా మంచి ఇన్నింగ్స్‌లు ఆడా. అయితే, అహ్మదాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది. కానీ, ఆసీస్ జట్టు మాత్రం నా కోసం ఫీల్డింగ్ సెటప్‌ను పెట్టింది. పిచ్ నుంచి పెద్దగా సహకారం లేకపోయినా మిచెల్ స్టార్క్, నాథన్ లయన్, టాడ్ మర్ఫీ మాత్రం కట్టుదిట్టంగా బంతులను సంధించారు. నా డిఫెన్స్ మీద నాకు పూర్తిస్థాయిలో నమ్మకం ఉంది. గతంలోనూ టెస్టు క్రికెట్లో ఇలానే ఆడా'' అని విరాట్ కోహ్లీ తెలిపాడు.

# కేఎస్ భరత్ వద్దు.. అతడే సరైనోడు

### టీమిండియా దిగ్గజం సంచలన వ్యాఖ్యలు
### గవాస్కర్‌ను ట్రోల్ చేస్తున్న నెటిజన్లు



న్యూఢిల్లీ: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ–2023తో అంతర్జాతీయ టెస్టుల్లోకి అడుగుపెట్టిన కేఎస్ భరత్.. ఈ నాలుగు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో మొదట్లో పెద్దగా ఆకట్టుకోకపోయినా, ఆ తర్వాత మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. చివరి టెస్టులో 44 పరుగులు చేసి, మ్యాచ్‌ను డ్రాగా ముగించడంలో తనవంతు పాత్ర పోషించాడు. కీపర్‌గానూ తన సత్తా చాటేందుకు ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలోనే.. భరత్ను ఆస్ట్రేలియాతో జరగనున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్ మ్యాచ్‌లోనూ కొనసాగించాలని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కానీ.. టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్ మాత్రం భరత్‌ని తీసుకోవ ద్దని కుండబద్దలు కొట్టాడు. అతని స్థానంలో కేఎల్ రాహుల్‌ని తీసుకుంటే బెటరని, అభిప్రాయపడ్డాడు.సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ.. ''ఫైనల్లో కేఎల్ రాహుల్‌ని వికెట్ కీపర్, బ్యాటర్‌గా ఆడించవచ్చు. ఐదు లేదంటే ఆరో స్థానంలో అతడిని ఆడిస్తే.. బ్యాటింగ్ ఆర్డర్ మరింత పటిష్టమవుతుంది. గతేడాది ఇంగ్లండ్‌లో రాహుల్ ప్రదర్శనను దృష్టిలో పెట్టుకునే నేను ఈ మాట అంటున్నాను. లార్డ్స్‌లో అతడు సెంచరీ సాధించాడు. కాబట్టి.. డబ్ల్యూటీసీ ఫైనల్ జట్టును ఎంపిక చేసేటపుడు, కేఎల్ రాహుల్ పేరును కూడా పరిగణనలోకి తీసుకోవాలి'' అంటూ చెప్పుకొచ్చాడు. తన వికెట్ కీపింగ్ నైపుణ్యాలను కేఎస్ భరత్ మరింత మెరుగుపరచుకోవాలని, అయితే అతడు తుది జట్టులో ఉంటాడా? లేదా? అన్నది పూర్తిగా సెలక్షన్ కమిటీ నిర్ణయమని తెలిపాడు. తన అభిప్రాయం ప్రకారం.. ఇంగ్లండ్ పిచ్‌లపై వికెట్ కీపింగ్ చేయాలంటే, కేఎల్ రాహుల్ వంటి అనుభవజ్ఞులు అవసరమని అన్నాడు. ఒకవేళ రాహుల్‌కి అవకాశం లేకపోతే.. ఇషాన్ కిషన్ పేరుని కూడా పరిశీలించవచ్చన్నారు. ఎందుకంటే.. భరత్ కంటే ఇషాన్ మెరుగ్గా బ్యాటింగ్ చేయగలడని పేర్కొన్నాడు. ఇలా సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలపై నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఎందుకంటే.. కేఎల్ రాహుల్ చాలాకాలం నుంచి విఫలమవుతూ వస్తున్నాడు. ఈ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో సైతం అతడు పెద్దగా రాణించింది లేదు. తొలి రెండు టెస్ట్ మ్యాచుల్లో అతడు ఘోరంగా విఫలమయ్యాడు. ఇక ఇషాన్ కిషన్ ఇంతవరకు టెస్టుల్లో అరంగేట్రం చేయనే లేదు. వన్డే, టీ20ల్లోనూ అతడు ఎప్పుడో ఒకసారి మెరుపులు మెరిపిస్తున్నాడే తప్ప.. నిలకడగా రాణించడం లేదు. అయితే.. ఈ టెస్ట్ సిరీస్‌లో కేఎస్ భరత్ మరీ గొప్ప ప్రదర్శన కనబర్చకపోతే, మంచి ఆటతీరుతోనే రాణించగలిగాడు. కీపింగ్, బ్యాటింగ్‌లో తనని తాను నిరూపించుకున్నాడు. ''అలాంటి ఆటగాడిని పక్కనపెట్టాలా?'' అంటూ నెటిజన్లు గవాస్కర్‌ని ట్రోల్ చేస్తున్నారు.

# టీమిండియాకు భారీ దెబ్బ

### ఆసీస్‌తో వన్డే సిరీస్‌కు స్టార్ ప్లేయర్ దూరం!



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ని కైవసం చేసుకున్న భారత్.. ఈనెల 17వ తేదీ నుంచి మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడేందుకు సిద్ధమవుతుంది. అయితే.. ఈలో పు టీమిండియాకు భారీ షాక్ తగిలింది. గాయం కారణంగా ఓ స్టార్ ఆటగాడు జట్టుకి దూరమ య్యాడు. అతనెవరా? అని అను కుంటున్నారా! మరెవ్వరో కాదు.. శ్రేయస్ అయ్యర్. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ–2023లో భాగం గా నాలుగో టెస్ట్ మ్యాచ్ సందర్భంగా.. శ్రేయస్‌కు మళ్లీ వెన్నునొప్పి రావడంతో, అతడు ఆట మధ్యలోనే మైదానాన్ని వీడాడు. ఈ గాయం నుంచి అతడు ఇప్పుడప్పుడే కోలుకునే ఆస్కారం లేదు కాబట్టి.. అతని స్థానంలో మరొకరిని రంగంలోకి దింపేందుకు బీసీసీఐ సిద్ధమవుతోంది. ఇదే గాయం కారణంగా.. ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లకు కూడా శ్రేయస్ అందుబాటులో ఉండటం సందేహంగా మారింది.ఇక ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్ గురించి మాట్లాడితే.. మొదటి రెండు టెస్టుల్లో భారత్ ఘనవిజయాన్ని నమోదు చేసింది. మొదటి టెస్ట్ మ్యాచ్ అయితే.. ఒక ఇన్నింగ్స్‌తో పాటు 132 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. అదే జోరుని రెండో టెస్టులోనూ కొనసాగించిన భారత్.. 6 వికెట్ల తేడాతో ఆసీస్‌పై నెగ్గింది. అయితే.. మూడో మ్యాచ్‌లో బ్యాటర్లతో పాటు బౌలర్లు సైతం చేతులు ఎత్తేయడంతో భారత్ ఓటమి చవిచూసింది. ముఖ్యంగా.. బ్యాటర్లు పూర్తిగా విఫలం అవ్వడం వల్లే ఈ పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. చివరగా నాలుగో టెస్ట్ డ్రాగా ముగిసింది. ఇరుజట్లు తొలి ఇన్నింగ్స్‌ని నాలుగు రోజుల పాటు ఆడారు. తొలుత ఆస్ట్రేలియా 480 పరుగులకు ఆలౌట్ అవ్వగా.. భారత్ 571 పరుగులకి ఆలౌట్ అయ్యింది. ఈ మ్యాచ్‌లోనే టెస్టుల్లో విరాట్ కోహ్లీ స్ట్రాంగ్ కంబ్యాక్ ఇచ్చాడు. 186 పరుగులతో అతడు విజృంభించడంతో.. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డుని కైవసం చేసుకున్నాడు.

# 'రెస్ట్ ఇన్ పీస్ పాకిస్తాన్ క్రికెట్'

### మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: ఈమధ్య పాకిస్తాన్ క్రికెట్ బోర్డు జట్టులో రకరకాల మార్పులు చేస్తోంది. ఇప్పటికే అఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు.. బాబర్ ఆజం స్థానంలో షాదాబ్ ఖాన్‌ను కెప్టెన్‌గా నియమించింది. అంతేకాదు.. బాబర్‌తో పాటు షాహీన్ అఫ్రి ది, ఫఖర్ జమాన్, హారిస్ రవూఫ్, మహ్మద్ రిజ్వాన్ వంటి హేమాహేమీ ఆటగాళ్లను విశ్రాంతి పేరుతో పక్కనపెట్టింది. పాక్ జట్టుని కొత్తగా, పటిష్టం గా తయారు చేయాలన్న ఉద్దేశంతో.. పాక్ బోర్డు ఈ కొత్త మార్పులకు శ్రీకా రం చుట్టింది. అయితే.. ఈ మార్పులకు కొందరు మద్దతు తెలుపుతుంటే, మరికొందరు మాజీలు మాత్రం వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్‌కి సైతం ఈ మార్పులు నచ్చలేదు. ఈ క్రమంలోనే ఆయన సంచలన వ్యాఖ్యలు చేశాడు. పాకిస్తాన్ జట్టు ఇప్పుడు రెస్ట్ ఇన్ పీస్ మోడ్‌లో ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు.ఐసీసీ ర్యాంకింగ్స్‌లో, అవార్డులు గెలుచుకోవడంలో పాకిస్తాన్ ఆటగాళ్లు కొంతకాలం నుంచి ముందుంటున్నారని.. ముఖ్యంగా బాబర్ ఆజం, షాహీన్ అఫ్రిదిలు గతేడాది ఐసీసీ అవార్డులను సొంతం చేసుకున్నారని రషీద్ పేర్కొన్నాడు. అయితే.. వాళ్లు ఇలా అవార్డులు పొందడం పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకి నచ్చలేదని.. అందుకే తమకు నచ్చనివారిపై వేటు వేసేలా నిర్ణయాలు బోర్డు మెంబర్లు తీసుకుంటున్నారని మండిపడ్డాడు. అందుకే.. ఇప్పుడు పాక్ క్రికెట్ 'రెస్ట్ ఇన్ పీస్'లో ఉందని చెప్పగలనన్నాడు. కొత్త ప్లేయర్లకు అవకాశం ఇవ్వడం మంచిదే కానీ.. మొత్తం జట్టునే ప్రక్షాళన చేయాలనుకోవడం మూర్ఖత్వం కిందకు వస్తుందని ఫైర్ అయ్యాడు. పాకిస్తాన్ క్రికెట్ టీమ్ నాశనానికి ఇదే తొలి అడుగులా కనిపిస్తోందంటూ కుండబద్దలు కొట్టాడు.

## వేగంగా కోలుకుంటున్న రిషబ్

### స్విమ్మింగ్ పూల్‌లో హల్ చల్



న్యూఢిల్లీ: టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ వేగంగా కోలుకుంటున్నాడు. డిసెంబర్ 30న రోడ్డు ప్రమాదానికి గురై ప్రస్తుతం చికిత్స పొందుతున్న పంత్.. మె ల్లిమెల్లిగా నడుస్తున్నా డు. ఎవరి సాయం లేకుండానే పంత్ ధీమాగా నడవగలుగుతున్నాడు. గతంలో ఓ చిన్న చేతికర్రతో నడుస్తున్న వీడియో షేర్ చేసిన రిషబ్ పంత్ ఇప్పుడు.. వాట్ పూల్ లో నడిచిన వీడియోను అభిమానులతో పంచుకున్నాడు. చిన్న విషయాల మధ్యలో ప్రతీదానికీ కృతజ్ఞతలు అని రాసుకొచ్చాడు.. గాయం తర్వాత తన హెల్త్ కు సంబంధించిన అప్డేట్స్ ఇస్తున్న పంత్.. తాజాగా ఈ వీడియోను విడుదల చేసి తాను కోలుకుంటున్నానిని చెబుతున్నాడు.నెల రోజుల క్రితం పంత్ తన ఇన్‌స్టా గ్రామ్‌లో.. ఒక అడుగు ముందుకు.. ఒక అడుగు బలంగా.. ఒక అడు గు మెరుగ్గా అని రాసుకొచ్చాడు. కార్ యాక్సిడెంట్ తర్వాత నాలుగు రోజుల పాటు ఉత్తరాఖండ్ లోనే చికిత్స పొందిన పంత్ కు ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం బీసీసీఐ ముంబైలోని కోకిలాబెన్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తుం ది. పంత్ గైర్హాజరీలో బోర్డర్ గావాస్కర్ ట్రోఫీలో అతడు లేని లోటు స్పష్టంగా తెలిసిందని నెటిజన్స్ వాపోతున్నారు.నాగ్ పూర్, ఢిల్లీ, ఇండోర్ లలో టెస్టులో కూడా చాలా మంది అభిమానులు పంత్ వి మిస్ యూ అని ప్లకార్డులు పట్టుకున్న ఫోటోలు వైరల్ గా మారాయి. ఆస్ట్రేలియాపై పంత్ కు మంచి రికార్డు ఉంది. గాయం కారణంగా పంత్ ఐపీఎల్, వరల్ టెస్టు ఛాంపియన్‌షిప్ వంటి కీలక టోర్నీలు మిస్ కానున్నాడు. ఈ ఏడాది భారత్ వేదికగా జరుగబోయే వన్డే వరల్డ్ కప్ వరకైనా రిషబ్ పంత్ కోలుకోవాలని టీమిండియా అభి మానులు కోరుకుంటున్నారు.

## అగ్రస్థానంలో అశ్విన్.. దూసుకొచ్చిన విరాట్ కోహ్లీ



న్యూఢిల్లీ: స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ–2023 సిరీస్‌లో కొందరు టీమిండియా ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనలు కనబర్చడం తో.. ఐసీసీ టెస్ట్ ర్యాం కింగ్స్‌లో మెరుగైన స్థానాల్ని ఆక్రమించుకున్నారు. రవి చంద్రన్ అశ్విన్ అయితే మరోసారి నంబర్ వన్ బౌలర్‌గా అవతరించాడు. ఈ సిరీస్‌లో అతడు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. మొత్తంగా 25 వికెట్లు తీయడంతో పాటు 86 పరుగులు సాధించాడు. ఫలితంగా.. అతనికి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డ్ లభించింది. ఈ సిరీస్ నేపథ్యంలో.. అశ్విన్ తొలుత ఇంగ్లండ్ పేసర్ జేమ్స్ అండర్సన్‌ని వెనక్కు నెట్టి నంబర్1 బౌలర్‌గా నిలిచాడు. అయితే.. మధ్యలో కొన్ని పాయింట్లు కోల్పోవడంతో, అండర్సన్‌తో కలిసి అంగ్రస్థానాన్ని సంయుక్తంగా పంచుకున్నాడు. ఇదే సిరీస్‌లో భాగంగా చివరి టెస్ట్ మ్యాచ్‌లో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (186) శతకం సాధించడంతో.. ర్యాంకింగ్స్‌లో ఏకంగా ఎనిమిది స్థానాలు ఎగబాకాడు. తద్వారా.. ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో 13వ ర్యాంక్ సాధించాడు. కోహ్లీకి టెస్టుల్లో ఇది 28వ సెంచరీ కాగా.. ఓవరాల్‌గా 75వ శతకం. బ్యాటింగ్ విభాగంలో.. కోహ్లీ కంటే ముందు వరుసలో రిషభ్ పంత్ 9, రోహిత్ శర్మ 10వ ర్యాంకుతో టాప్–10లో కొనసాగుతుండగా.. ఆస్ట్రేలియా బ్యాటర్ మార్నస్ లబుషేన్ అగ్రస్థానంలో ఉన్నాడు. స్పిన్ ఆల్రౌండర్ అక్షర్ పటేల్ కూడా బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 44వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఆల్రౌండర్ల జాబితాలో చూసుకుంటే.. నాలుగో స్థానాన్ని అక్షర్ ఆక్రమించాడు.

# లీకులు షురూ.. దేవుడిగా పవన్ లుక్ వైరల్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్– మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ మల్టీ స్టారర్ గా ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. కోలీవుడ్ హిట్ సినిమా వినోదాయ సీతాంకు రీమేక్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని నటుడు, దర్శకుడు అయిన సముతిర ఖని తెరకెక్కిస్తున్నాడు.ఇక గత నెల పూజా కార్యక్రమాలతో మొదలైన ఈ సినిమాలో తేజ్ సరసన రొమాంటిక్ బ్యూటీ కేతిక శర్మ నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, జీ స్టూడియోస్ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇక ఈ చిత్రంలో పవన్ దేవుడుగా కనిపిస్తున్నాడు. తాజాగా అందు తున్న సమాచారం ప్రకారం దేవుడున్నాడు అనే టైటిల్‌ను ఈ సినిమా కోసం అనుకుంటున్నారట. ఇక పవన్ మిగతా సినిమాలను పక్కన పెట్టి ముందు ఈ సినిమాను ముగించాలని చూస్తున్నాడు. ఎందుకంటే పవన్ అతి తక్కువ కాల్షీట్స్ ఇచ్చిన సినిమా ఇదే. అందుకే త్వరత్వరగా పూర్తి చేస్తున్నారు. పెద్ద సినిమా ఎక్కడ షూట్ చేస్తున్నారా..? అక్కడ కెమెరాలు పెట్టేస్తాం.. మొబైల్ ఫోన్స్‌తో ఊడిపోతాం అన్నట్లు ఉంటారు కొంతమంది. హీరో లుక్, సీన్స్‌ను రహస్యంగా క్యాప్చర్ చేసి సోషల్ మీడియాలో లీకులు పెట్టేస్తారు. ఈ సమస్యను ప్రతి స్టార్ హీరో ఎదుర్కొంటున్నాడు. తాజాగా పవన్– తేజ్ సినిమాకు కూడా లీకుల బెడద తప్పలేదు. ఇంకా సగం షూటింగ్ కూడా అవ్వలేదు అప్పుడే పవన్ లుక్ అంటూ ఇంటర్నెట్‌లో లీకు ఫోటోలు వదిలేశారు. ఇక ఈ ఫోటోలో పవన్ వెనుక తేజ్ నిలబడి ఉన్నాడు. పవన్ అల్ట్రా స్టైలిష్ లుక్‌లో కనిపించగా.. అతని వెంకునా తేజ్ డాక్టర్ డ్రెస్‌లో కనిపించాడు. అయితే పవన్ ను దేవుడు అన్నారు కదా.. ఈ ఫొటోలో ఆలా కనిపించడం లేదే.. అని అంటున్నారు అభిమానులు. గోపాల గోపాల చిత్రంలో కూడా పవన్ దేవుడిలానే కనిపించాడు. కానీ, అందులో కూడా మోడ్రన్ దేవుడిలానే దర్శనమిచ్చాడు. ఇక ఇందులో అల్ట్రా మోడ్రన్ దేవుడు లా దర్శనమిచ్చాడు. ప్రస్తుతం ఈ ఫోటో మాత్రం ఇంటర్నెట్ ను షేక్ చేస్తోంది. మరి ఈ రీమేక్ సినిమా తెలుగులో ఎలాంటి హిట్ అందుకుంటుందో చూడాలి.

## ఎన్టీఆర్ 30.. హాలీవుడ్‌ను తలపించేలా డైరెక్టర్ ప్లాన్!



అమెరికాలో జరిగిన ఆస్కార్ హడావుడి ముగిసింది. ఈ వేడుకల్లో ఆర్ఆర్ఆర్ నాటు నాటు సాంగ్‌ను ఆస్కార్ వరించింది. దీంతో ఈ సినిమాలో నటించిన రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ఇకపై తన తరువాతి సినిమాలపై ఫోకస్ పెట్టనున్నారు. ఎన్టీఆర్ తదుపరి చిత్రం కొరటాల శివతో చేస్తున్నారు. తాజాగా ఎన్టీఆర్ 30 నుంచి అప్డేట్ రావటంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.ఇప్పటి నుంచి ఎన్టీఆర్ ఫోకస్ ఎన్టీఆర్ 30 పైనే పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రం మూవీ లాంచ్ కార్యక్రమం ఈ నెల 18న గ్రాండ్‌గా జరగనుంది. ఆ తర్వాత మూవీ రెగ్యులర్ షూటింగ్ మార్చి 29 నుంచి ప్రారంభించినున్నట్లు తెలుస్తోంది. పీరియాడికల్ మూవీగా తెరకెక్కించనున్న ఈ మూవీ సముద్రం బ్యాక్ డ్రాప్లో భారీ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొందిస్తున్నారు. ఆచార్యతో డిజాస్టర్ డైరెక్టర్ అనిపించుకున్న కొరటాల... ఎన్టీఆర్ 30తో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. మరికొన్ని రోజుల్లో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ సినిమాకి సంబంధించి ఓ క్రేజీ అప్డేట్ నెట్టింట్లో వైరల్‌గా మారింది.డైరెక్టర్ కొరటాల ఈ సినిమాలో భారీ యాక్షన్ సీన్స్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో లావుగా కనిపించేందుకు ఎన్టీఆర్ కొంచెం బరువు కూడా పెరిగాడు. కాగా.. ఈ సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్ 5న రిలీజ్ చేయనున్నారు. ఎన్టీఆర్ 30 మూవీ ఫుల్ యాక్షన్ మూవీ తెలియటంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.

## అప్పుడు కోలీవుడ్ హీరో.. ఇప్పుడు మాలీవుడ్ హీరో



ఉప్పెన సినిమాతో తెలుగుతె రకు పరిచయయ్యాడు మెగా మేనల్లుడు పంజా వైష్ణవ్ తేజ్. మొదటి సినిమాతోనే ఇండస్ట్రీ హిట్ అందుకో వడంతో కుర్ర హీరోకు తీరుగులేదు అనుకున్నారు. కానీ, మొదటి సినిమా తరువాత రిలీజ్ అయిన కొండపొలం, రంగరంగ వైభవంగా సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్కాబోర్లాపడ్డాయి. దీంతో వైష్ణవ్.. తన తరువాతి సినిమాలను ఆచితూచి ఎంచుకొంటున్నాడు. ఈ నేపథ్యంలోనే కొత్త దర్శకుడితో ఒక కొత్త సినిమాను ప్లాన్ చేశాడు. సితార ఎంటర్ టైన్మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్ లో వైష్ణవ్ క్ష04 అనే సినిమా చేస్తున్న విషయం తెల్సిందే. ఈ చిత్రం శ్రీకాంత్ ఎన్ రెడ్డి డైరెక్టర్ గా పరిచయమవుతున్నాడు. ఈ సినిమాను సూర్యదేవర నాగవంశీ– సాయి సౌజన్య కలిసి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన వైష్ణవ్ పోస్టర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొంది. ఈ చిత్రంలో వైష్ణవ్ సరసన లక్కీ బ్యూటీ శ్రీలీల నటిస్తోంది. ఇరట్ట విజయం సాధించినందుకు అభినందనలు, జోజు సార్! పెద్ద స్క్రీ మీ క్రూరత్వాన్ని మరింతగా చూసేందుకు వేచి ఉండలేను' అంటూ నిర్మాత సూర్యదేవర నాగవంశీ ట్విట్టర్ ద్వారా తెలిపాడు. అది సూపర్ హిట్. ఇక ఇప్పుడు ఈ సినిమా కోసం మాలీవుడ్ హీరోను రంగంలోకి దించుతున్నారు.. మరి ఈ సినిమాతో మెగా మేనల్లుడు ఎలాంటి హిట్ ను అందుకుంటాడో చూడాలి.

మనం మూవీ

# 'నాటు నాటు' ప్రభంజనం

### ఆశ్చర్యపరుస్తోన్న గూగుల్ సెర్చ్ రికార్డులు



విడుదలైన దగ్గరి నుంచి తగ్గేదేలే అంటూ క్రేజ్ సొంతం చేసుకున్న 'నాటు నాటు' ఏకంగా ఆస్కార్‌ను గెలుచుకుంది. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డుతో ఈ పాట రేంజ్ అమాంతం పెరిగింది. అందుకే ప్రస్తుతం ప్రపంచమంతా 'నాటు నాటు'తో మారుమోగి పో తుంది. ఈ పాటకు ఆస్కార్ అవార్డు ప్రకటించిన తర్వాత ప్రపంచ వ్యాప్తం గా ఉన్న నెటిజన్లు దీని కోసం తెగ వెతికేసినట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఆస్కార్ ప్రకటించాక ఈ పాటను 10 రెట్లు అధికంగా వెతికినట్లు జపాన్‌కు చెందిన ఓ సంస్థ తన నివేదికలో పేర్కొంది. 1,105 శాతం సెర్చ్‌తో 'నాటు నాటు' రికార్డు సృష్టించిందని తెలిపింది. ఇక టిక్ టాక్‌లోనూ 'నాటు నాటు' ఓ రేంజ్‌లో ట్రెండ్‌ను క్రియేట్ చేసింది. ఏకంగా 52.6 మిలియన్ల వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలిచింది. రామ్ చరణ్, ఎన్టీఆర్ ఇద్దరూ వారి ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్‌తో గ్లోబల్ వ్యాప్తంగా ఉన్న ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకున్నారు. ప్రముఖులం దరూ ఈ పాటకు కాలు కదిపారు. ఇక తాజాగా హాలీవుడ్ మ్యూజిక్ లెజెండ్స్ పాటలను కూడా వెనక్కునెట్టి ఆస్కార్‌ను సొంతం చేసుకుంది ఈ అచ్చతెలుగు గీతం. 95వ ఆస్కార్ వేడుకల్లో రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ లైవ్‌లో ఈ పాటను పాడగా వేదికంతా చప్పట్లతో మారుమోగిన విషయం తెలిసిందే.

## మృణాల్ ఠాకూర్‌కు బెదిరింపులు



తన ఈ–మెయిల్ ఖాతా హ్యాక్‌కు గురైందని.. గుర్తు తెలియని వ్యక్తి బెదిరింపులకు పాల్పడు తున్నట్లు చెప్పారు నటి మృణాల్ ఠాకూర్. తన వ్యక్తిగత సమాచారం, సినిమా స్క్రిప్ట్‌లన్నీ ఈ ఖాతాలో ఉన్నాయంటూ ఆమె ఆం దోళన వ్యక్తం చేశారు. అయితే, ఇదంతా నిజంగా జరగలేదు. కేవలం ఓ షో ప్రమోషన్ కోసం దీనిని షూట్ చేశారు. ఇంతకీ ఆ షో ఏమిటంటే..!రానా, వెంకటేశ్ ప్రధాన పాత్ర ల్లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ 'రానా నాయుడు'. నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో రానా.. సెలబ్రిటీల సమస్యలు తీర్చే వ్యక్తిగా కనిపిస్తారు. ఇప్పటికే ఈ సిరీస్ ప్రమోషన్‌లో జాన్వీకపూర్ భాగమైన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే తాజాగా నటి మృణాల్ సైతం 'రానానాయుడు' ప్రమోషన్ కోసం రంగంలోకి దిగారు. ఆయన సాయంతో సమస్య పరిష్కారమైనట్లు వెల్లడించింది. 'రానా.. ఇలాంటి సమస్యల నుంచి ఎలా గట్టెక్కిస్తాడో తెలియాలంటే నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారమవుతున్న రానా నాయుడు చూసేయండి' అని మృణాల్ పేర్కొంది.

## ప్రధాని నాకు చెప్పిన మాటే.. స్పీల్‌బర్గ్ రాజమౌళికి చెప్పారు: విజయేంద్ర ప్రసాద్



'నాటు నాటు' పాటకు ఆస్కా ర్‌ను అందుకొని ప్రపంచ దేశా ల ముందు భారత సినిమా కీర్తిని పెంచేశారు రాజమౌళి. 'ఆర్ఆర్ఆర్' టీం ఆ అవార్డు అందుకున్న తర్వాత ఆ సినిమా రచయిత, రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ ఓ ప్రముఖ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆస్కార్ వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పిన ఆయన.. గతంలో ప్రధానమంత్రి మోదీని కలవడం గురించి మాట్లాడారు.''నేను కొంతకాలం క్రితం ప్రధానిని కలిశాను. నాలుగు నిమిషాలు మాట్లాడతారేమో అనుకున్నాను. మా మీటింగ్ 40 నిమిషాలు సాగింది. ఆ నలభై నిమిషాలు ప్రపంచం మొత్తం భారత్ వైపు ఎలా చూడాలి.. అనే దాని గురించే చర్చించుకున్నాం. మోదీ విజన్‌కు నేను ఆశ్చర్యపోయాను. మన దేశ సంస్కృతి చాలా గొప్పదని.. దానిని ప్రపంచానికి చాటేలా కృషి చేయాలి'' అని మోదీ చెప్పినట్లు విజయేంద్రప్రసాద్ అన్నారు. ఇక రాజమౌళి స్పీల్‌బర్గ్‌ను కలిసిన సమయంలో ఆయన కూడా ఇలానే అన్నట్లు విజయేంద్రప్రసాద్ చెప్పారు. భారతదేశ సంస్కృతి ఉట్టిపడేలా సినిమాలు తీయాలని రాజమౌళికి స్పీల్‌బర్గ్ సూచించినట్లు తెలిపారు. ఇక 'ఆర్ఆర్ఆర్' విజయం వెనుక మూడు తరాల కృషి ఉందని విజయేంద్ర ప్రసాద్ వివరించారు. ఆయన సోదరుడు శివ శక్తి దత్తా స్క్రిప్ట్ రాయడానికి సాయం చేస్తే.. రాజమౌళి చిత్రానికి దర్శకత్వం వహించారని ఆయన అన్నారు. ఇక రాజమౌళి భార్య, కీరవాణి, కాలభైరవ.. ఇలా ఎంతోమంది ఉమ్మడి కృషి ఫలితంగా చిత్రం విజయం సాధించిందని ఆయన చెప్పారు.

## శాకుంతలం ప్రమోషన్స్‌లో సమంత



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ స మంత ఈ మధ్యనే మయో సైటిస్ వ్యాధి నుంచి బయటప డింది. ఇక యశోద సినిమాతో గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ ఏడాది శాకుంత లం చిత్రంతో అభిమానుల ముందుకు రానుంది. స్టార్ డైరెక్టర్ గుణశేఖర్ దర్శకత్వం లో తెరకెక్కిన శాకుంతలం ఏప్రిల్ 14 న పరిలీజ్ అవుతున్న విషయం తెల్సిందే. శకుంతల–దుశ్యంతుల ప్రేమ కావ్యంగా గుణశేఖర్ ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఎన్నో వాయిదాలా తరువాత ఈ సినిమా రిలీజ్ అవుతుండడంతో సినిమాపై భారీ అంచనాలను పెట్టుకున్నారు అభిమానులు. అందులోనూ దిల్ రాజు ఈ సినిమాను రిలీజ్ చేస్తుండడంతో మరింత హైప్ క్రియేట్ అయ్యింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన ట్రైలర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక రిలీజ్ డేట్ దగ్గరపడడంతో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేశారు. సమంత కొద్దిగా కోలుకోవడంతో ఆమె కూడా ఈ ప్రమోషన్స్ లో పాల్గొననుంది. తాజాగా శాకుంతలం చిత్రం బృందం పెద్దమ్మ తల్లి టెంపుల్ లో సందడి చేశారు. సమంత, హీరో దేవ్ మోహన్, డైరెక్టర్ గుణశేఖర్, ఆయన కుమార్తె, నిర్మాత నీలిమ గుణ, నిర్మాత దిల్ రాజు కలిసి పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి. ఇకపోతే సామ్ కు దైవ భక్తి ఎక్కువే అన్న విషయం తెల్సిందే. తన ప్రతి సినిమాకు ముందు తిరుపతి వెళ్లి స్వామివారి ఆశీస్సులు అందుకోవడం ఆమెకు అలవాటు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.